నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

సోమవారం | 26 జనవరి 2026 | పేజీలు 16





పర్చూరు ప్రగతి బాటసారి
ప్రజలు మెచ్చిన నాయకుడు



## అట్లా చిన్నవెంకటరెడ్డికి పితృవియోగం



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని సంతమాగు లూరుకు చెందిన మాజీ ఎంపీపీ రాష్ట్ర టిడిపి నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి తండ్రి అట్లా రామిరెడ్డి ఆదివారం వినుకొండ మండలం విఠం రాజు పల్లి గ్రామంలో మృతి చెందినట్లు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురు యాదవ్ తెలిపారు అట్లా రామి రెడ్డి మృతి పట్ల సంతమాగులూరు ఏఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు మోతాదు భాష ఐ టీడీపీ నాయకులు మొగిలి సుబ్బారావు తదితర టిడిపి నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. అంత్యక్రియలు విటరాజు పల్లెలోనే నిర్వహించనున్నట్లు సన్నెబోయిన గురుయాదవ్ తెలిపారు.

## చురుగ్గా సాగుతున్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులు

కొరిశపాడు మేజర్‌న్యూస్: స్థానిక మీద మెట్లలోని మిద్దెల డొంకలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఆలయ ధర్మకర్త వడ్లమూడి సురేంద్రబాబు తెలిపారు గ్రామస్తుల సహకారంతో ఇప్పటికే దుర్గాదేవి మల్లేశ్వర స్వామి వారి దేవాలయాలు నిర్మాణం పూర్తి అయినట్లు మే 5వ తేదీన నరసింహ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించేందుకు వేద పండితులు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు మండల ప్రజలు ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు

## గొట్లగట్టు ఉన్నత పాఠశాల విద్యార్థినికి జిల్లా స్థాయిలో అవార్డు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్:మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ కొండ్రు మంజులకు జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి అవార్డులు సొంతం చేసుకుంది. వ్యాస రచన పోటీలో జిల్లా స్థాయిలో మూడో బహుమతి అలాగే క్విజ్ పోటీలో నియోజకవర్గ స్థాయిలో మూడో బహుమతి సాధించింది.మార్కపురం లో నిర్వహించిన జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకల్లో, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, చేతుల మీదుగా కొండ్రు మంజు అవార్డులు, ప్రశంసా పత్రాలు స్వీకరించింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధానో పాధ్యాయులు ఆదినారాయణ, ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నేడు మాంసం విక్రయాలు నిషేధం

### మునిసిపల్ కమిషనర్ మారుతీరావు

మర్రిపూడి, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నేడు నగర పంచాయతీ పరిధిలో జంతు వధ మరియు మాంసం విక్రయాలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ మారుతీరావు వెల్లడించారు. శనివారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గణతంత్ర దినోత్సవం రోజున పట్టణంలోని మటన్ మరియు చికెన్ సెంటర్లు చేపల విక్రయ దుకాణాలు అన్నీ తప్పనిసరిగా మూసివేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను అతిక్రమించి ఎవరైనా మాంసం విక్రయాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. వ్యాపారస్తులు మరియు పట్టణ ప్రజలు ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కమిషనర్ కోరారు.





ఉండవల్లిలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యుల మాగుంట శ్రీనివాసులురెడ్డి.

## ప్రకాశం కలెక్టర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు ప్రదానం

**ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో సమవర్ధవంతంగా అమలు**

**విజయవాడలో జాతీయ ఓటర్ల దినోత్సవంలో అవార్డు అందుకున్న కలెక్టర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసినందుకు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఉత్తమ ఎన్నికల నిర్వహణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రకాశం జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (పదవీవిరమణ) అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్‌లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో చేసిన కృషి ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## కొరిశపాడులో సూర్య భగవానుని మహాయజ్ఞం



కొరిసపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కొరిసపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పంచముఖ గాయత్రీ దేవి శక్తిపీఠములో ఆదివారము రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ వాస్తు సిద్ధాంతి అయినాల నాగేశ్వరరావు జయశ్రీ దంపతుల ఆధ్వర్యంలో దేవాలయములో సూర్య భగవానుని యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో సూర్య భగవానుని విగ్రహానికి పంచామృత అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వందలాది మంది భక్తులు దంపత సమేతంగా సూర్య భగవానుని హోమ కార్యక్రమంలో హోమం చేసి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మశ్రీ అయినాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న సూర్య భగవానుని మహాయజ్ఞ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పీఎస్ బాబు, కారసాల హరిబాబు, అనంత వెంకట రమణయ్య, అనంతు నాగేశ్వరరావు, అనంత రెడ్డి, పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, టీ రామకృష్ణ, టి ప్రసాదు, పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## హామీల అమలు కోసం ఎస్టీయు పోరుబాట

**మార్కాపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిలుపు**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు కానీ సందర్భంగా వాటి అమలు కోసం దశలవారీ పోరాటానికి సిద్ధం కావాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.కె.యస్ ప్రసాద్ , ఆర్ దేశా నాయక్ ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ఉద్యోగి పక్షపాతి ప్రభుత్వం అంటూ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక రకాలైన హామీలను ప్రకటించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత హామీల అమలుపైన మీనమేషాలు లెక్కించటం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. రెండున్నర సంవత్సరాలు ఆలస్యమవుతున్న 12వ పిఆర్సి కమిటీని ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని, వెంటనే పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి 30 శాతం మధ్యంతర భృతిని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు వేల కోట్లు పేరుకుపోయాయని తక్షణమే వాటిని చెల్లింపు చేసే విధంగా ప్రకటన చేయాలి అని డిమాండ్ చేశారు. సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి మెరుగైన పెన్షన్ విధానం తీసుకొస్తామని ఎన్నికల హామీగా చెప్పి ఉన్నారని వెంటనే మెరుగైన పెన్షన్ విధానం వైపు అడుగులు వేయాలని లేని పక్షంలో పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో పునరుద్ధరించాలని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి నిరసిస్తూ మొదటి దశగా జనవరి 30న మండల తహసిల్దార్‌కు పత్రాలు సమర్పించడం, రెండవ దశలో ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం, మూడవ దశలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈఉద్యమ కార్యాచరణలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పవరంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అద్దంకి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్ మోహన్ రావు, సొసైటీ అధ్యక్షులు అల్లంనేని బ్రహ్మానందం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో కిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ రామాంజనేయులు నేతృత్వంలో డాక్టర్ జిలాని, డాక్టర్ సంధ్య 432 మందికివైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో షుగర్ పరీక్షలు, బీపీ, ఈసీజీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కాలేశా అధిక వ్యాధితో బాధ పడుతున్న కొంతమంది పేషెంట్లని ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కె.వి సుబ్బారావు,బత్తుల వెంకట్రావు , గడ్డం నాగేశ్వరరావు, రవి, పవన్ భాను, శ్రీను, బాచిన చౌదరి బాబు, ఏనుకపాటి అశోకు, శ్రీను, కోటి స్వామి, స్వామియేలు, విజయ్, ఇంటూరి రామకృష్ణ, రాయని శేషగిరి, హెచ్ యం పుచ్చకాయల ప్రసాద్ పాల్గొన్నారు.

## ఓటే ప్రజాస్వామ్యానికి ప్రాణం




పామూరు, మేజర్‌న్యూస్: ఓటే ప్రజాస్వామ్యానికి ప్రాణం ప్రతి ఓటరూ బాధ్యత వహించాలని బూత్ లెవల్ ఆఫీసర్ శ్రీవల్లి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, మార్నేని మాలకొండయ్య, బూత్ ఇంచార్జ్ చీమలదిన్నె రవీంద్రబాబు, బాసు శ్రీనివాసులురెడ్డి, జింక మధు, మన్నం సాయి, బాసు రాంమోహన్, చీమలదిన్నె రాజా, చీమలదిన్నె సుమంత్, పత్తిపాటి నరసింహం, బండారు రాజా, బండారు చిన్న కొండయ్య, బండారు చౌదరి, బండారు రవి, బచ్చు మాల్యాద్రి, కూడల మనోహర్ కృష్ణ, దూపాటి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పొంగలిపెట్టి ధ్వజస్తంభం వద్ద కొబ్బ రికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. అమ్మవారి పూజారి మెట్టెల బాలరాజుయాదవ్ పి.విజయ లక్ష్మి అమ్మవారిని పట్టు వస్త్రాలు నిమ్మకాయలు, పూల దండలతో ప్రత్యేక అలంకరణ చేశారు ఆలయ అర్చకులు కామేశ్వరి శర్మ ప్రకాష్‌రావ్ పంతులు గోత్రనామాల అర్చనలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా కమిటీ సభ్యులు పని చేయాలి

**ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**





కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ కమిటీ మొదటి సర్వసభ్య సమావేశం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అందరిదీ తెలుగు దేశం పార్టీ కుటుంబం అంటూ పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కమిటీ సభ్యులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధి, బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ప్రతి కమిటీ సభ్యుడు క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేయాలని సూచించారు. పార్లమెంట్ కమిటీలోని ప్రతి సభ్యుడు ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, ఆమండలంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ శ్రేణులను చైతన్యవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. అలాగే కమిటీ సభ్యుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. పార్టీ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేలా ప్రతి నెల కార్యవర్గ సమావేశం, అలాగే మూడు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశాన్ని నియోజకవర్గాల వారీగా నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ కార్యాలయ కార్యదర్శి షేక్ షరీఫ్, ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎన్.చంద్రిక, కార్యదర్శులు, కోశాధికారి, మీడియా కోఆర్డినేటర్‌తో పాటు కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు కృష్ణారెడ్డి, బి.రమేష్, వి.రామయ్య, ఎస్.తిరుపతిరెడ్డి, కె.ఇంద్రభూపాల్ రెడ్డి, బి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా తొలి గణతంత్ర వేడుకలకు ప్రజలు తరలిరావాలి: జెసి

**సూర్య ప్రతినిధి, మార్కాపురం**

మార్కాపురం జిల్లా గడ్డపైన తొలి గణతంత్ర దిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. జిల్లా ఆవిర్భావం తర్వాత జరిగే మొట్టమొదటి జెండా పండుగను చిరస్మరణీయంగా చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక ఎస్వీకెపి కళాశాల మైదానంలో జరిగే 77వ గణతంత్ర వేడుకల్లో దేశభక్తి భావం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరోసారి ఈ వేదిక సాక్షిగా ప్రజలకు తెలియజేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాలను కూడా ప్రదర్శించనున్నారు. విధుల నిర్వహణలో ప్రతిభ చూపిన 255 మందికి ఈ వేదిక సాక్షిగా ప్రశంసా పత్రాలను ప్రదానం చేస్తారు. ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ మార్కాపురం జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో అట్టహాసంగా ఈ వేడుకను నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. కన్నుల పండుగగా నిర్వహించే ఈ వేడుకను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## యువత చేతిలో దేశ భవిత: తహసీల్దార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, కొత్తగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసు కోవాలని చీమకుర్తి తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య తెలిపారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చీమకుర్తి మండల తహసీల్దార్ వారి కార్యాలయంలో ఓటర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఓటుహక్కు మన బాధ్యత కూడా అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రామ కృష్ణయ్య మాట్లాడుతూ ఓటు హక్కు అనేది మన జన్మ హక్కు అని, ఓటు హక్కు ద్వారా మంచి పాలనకు పునాది కావాలని కోరారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం నుండి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, చీమకుర్తి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, బిఎల్వోలు, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో కలిసి పిడతలపూడి రోడ్, చీమకుర్తి బస్టాండ్‌లో ఓటర్ల ప్రతిజ్ఞ చేసి అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం తహసీల్దార్ కార్యాలయం నందు నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా చీమకుర్తి మండల పరిధిలో 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్‌కు ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు, శివాజీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జీ.సుబ్బారావు, ఎం.చలమయ్య, కె.గంగాధర్, కె.రమణయ్య, కె.లోకేష్, పి.గంగయ్య, ఎం.సురేష్, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, చీమకుర్తి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, బిఎల్వోలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## 6వ వార్షికోత్సవానికి గిద్దలూరు ఎమ్మెల్యేను ఆహ్వానించిన రజక సంఘం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు శ్రీశ్రీశ్రీ మడియా లేశ్వర స్వామి వారి 6వ వార్షికోత్సవానికి గిద్దలూరు గౌరవ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని ఆహ్వానించిన రజక అభివృద్ధి సంఘం మడియాలేశ్వర స్వామి గుడి కమిటీ, సభ్యులు గౌరవ అధ్యక్షులు ఆవులమంద శ్రీనివాసులు, చీమలదిన్నె లక్ష్మణ్ బాబు, తూర్పునాటి గోపాల్, కొమరోలు శ్రీనివాసులు, అలసందలపల్లి రామాంజనేయులు, రజక సంఘం అధ్యక్షులు పాలకవీటి బాల చెన్నయ్య, గుడి అధ్యక్షులు సలి జాముల ఖాదరయ్య, తురుమెల్ల సురేష్, అలసందరపల్లి పాండు, తిమ్మనపల్లి గురయ్యా, ఆరేపాటి శివశంకర్, పులిమద్ది వెంకట రమేష్, వేములపాటి చంటి, కమలపాటి వెంకటేశ్వర్లు, వడ్లమాను సుబ్బరాయుడు, అలసంద పల్లి పుల్లయ్య, కొమరోలు సుబ్బారావు, బోయలపల్లి మల్లి పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు**




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు కోరారు. సిఐటియు చీమకుర్తి మండల సమావేశంఎ ఓబులేసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలు ప్రయోజనాల కోసం ప్రతి క్షణం పరిత పించబోతున్నారు దానిలో భాగంగా కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ చేస్తా ఉన్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను ప్రతి ఉద్యోగ, కార్మికుడు, రైతులకు, కూలీలు సంఘటితంగా జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో సిఐటియూ జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు మండల కన్వీనర్ సేలం ఆది నారాయణ మండల నాయకులు టి శ్రీను, చీ శ్రీను, కనక రాజు, అప్పలనాయుడు, జూ ఏడుకొండలు, య పిచ్చయ్య, శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఏలేష్ తదితరులు పాల్గొన్నారు

## దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

కొరిశపాడు మేజర్‌న్యూస్: ఆదివారం రథసప్తమి కావడంతో మేదరమెట్ల దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అమ్మవారికి లలిత కుంకుమ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త వడ్లమూడి సురేంద్రబాబు తెలిపారు అనంతరం అమ్మవారికి సమర్పించిన పాతిక కేజీల పులిహోరను ప్రసాద వితరణ జరిపినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు

కొరిశపాడు. మేజర్‌న్యూస్: ఆదివారం రథసప్తమి. పురస్కరించుకొని మండలంలో కొరిశపాడు అన మనమూరు మేదరమెట్ల తదితర గ్రామాలలోని ఆలయాలలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు కొరిశపాడు లోని గాయత్రి పీఠంలో సిద్ధాంతి అయినాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నవగ్రహ హోమాలు అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



## మైనార్టీల గొంతుగా వైసీపీని మార్చుతున్న ఆ ఇద్దరు

**వైసీపీ మైనార్టీ అధికార ప్రతినిధి సయ్యద్‌గౌస్ మొహిద్దీన్**

**సూర్య ప్రతినిధి, మార్కాపురం**

ఆంధ్ర రాష్ట్రంలో మైనార్టీల గొంతుగా వైసీపీని మార్చి పేద ముస్లిం పురోగతికి పాటుపడుతున్న వారు వైసీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు, మైనార్టీ మాజీ వాక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ భాషా, కర్నూలు మాజీ వైసీపీ ఎమ్మెల్యే, మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అఫీస్ ఖాన్ అని ఆ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కొనియాడారు. వైసీపీ వెంటే మైనార్టీలు నడిచేలా చేయడంలో ఖాదర్ బాషా, అఫీస్ ఖాన్‌ల పాత్ర మరవలేనిది అని ఆయన అభిప్రాయ పడ్డారు. పార్టీకి ఓ వర్గాన్ని వెన్నుముఖగా మల్చాలంటే సామాన్యమైన విషయం కాదని, అది ఈ ఇద్దరి వల్లే సాధ్యమైందన్నారు. మైనార్టీలకు వైసీపీ ఎప్పుడూ అండగా నిలవడం కూడా ఓ కారణమని ఆయన కొనియాడ్డారు. మైనార్టీ నేతలకు నేరుగా పార్టీ పదవుల్లో కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు ఆయువుపట్టు

**ఓటు ప్రజాస్వామ్య రక్షణ – ఓటు భవిష్యత్తు నిర్మాణం**




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్స్ డే వేడుకలను పురస్కరించుకుని ఆదివారం పుల్లలచెరువు మండలంలో అవగాహన కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఎంపీడీవో మరియదాసు, డిప్యూటీ తహసి ల్దార్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో కస్తూరి బా గాంధీ బాలికలతో ర్యాలీ చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. "ఓటు హక్కు – ప్రజాస్వామ్య రక్షణ", "ప్రతి ఓటు భవిష్యత్తు నిర్మాణం" వంటి నినాదాలతో బాలికలు ప్రజల్లో అవగాహన కల్పించారు. ర్యాలీ ముగిసిన అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద పాల్గొన్నవారు మానవహారం ఏర్పడి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. యువతలో ఎన్నికలపై చైతన్యం పెంపొందించడం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, ఎన్నికల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'



సంతమాగులూరు మేజర్‌న్యూస్: సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు 17 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని పుస్తక పఠనం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.


నిత్య విజయాన్వేషి, ప్రజల మనిషి, సహృదయులు,
సేవాగుణ సుసంపన్నులు, మా పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
గుదే తారకరామారావు
యద్దనపూడి మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి
అనంతవరం గ్రామం,
యద్దనపూడి (మం)
కొరిటాల వంశీకృష్ణ
అనంతవరం గ్రామ టిడిపి నాయకులు
యద్దనపూడి మండలం


కారంచేడు మండల అభివృద్ధికి సహాయ సహకారాలు
అందజేస్తున్న గౌరవనీయులు పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
స్వాతంత్ర్య సమరయోధులకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
నియోజకవర్గ ప్రజలకు
77వ గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
జి. నాగరాజు
తహశీల్దార్, కారంచేడు


జన్మదిన శుభాకాంక్షలు
పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు
నిత్యశ్రామికులు, మా యంగ్ & డైనమిక్ లీడర్,
పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కోడూరి శేష బ్రహ్మాచారి
ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ
కార్పొరేషన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్
పర్చూరు


జన్మదిన శుభాకాంక్షలు
సహృదయులు, నిస్వార్ధ సేవాగుణ సుసంపన్నులు, అభివృద్ధి ప్రదాత,
నమ్మకున్న కార్యకర్తలకు నేను ఉన్నానంటూ భరోసా ఇస్తూ
నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్న పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శేరు వెంకటేశ్వర్లు
టిడిపి సీనియర్ నాయకులు,
పెద్దపల్లిపాలెం, చిన్నగంజాం (మం)


జన్మదిన శుభాకాంక్షలు
పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు
నిత్యశ్రామికులు, మా యంగ్ & డైనమిక్ లీడర్,
పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
కోకి భాస్కర్‌రెడ్డి
పర్చూరు నియోజకవర్గ తెలుగురైతు విభాగం ఉపాధ్యక్షులు,
రాజు బంగారుపాలెం, చిన్నగంజాం (మం)


జన్మదిన శుభాకాంక్షలు
పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు
నిత్యశ్రామికులు, మా యంగ్ & డైనమిక్ లీడర్,
పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
వెలుగు డి.ఆర్.డి.ఎ. కార్యాలయము
మరియు సిబ్బంది, ఇంకొల్లు


ప్రియతమ నాయకులు, పర్చూరు శాసనసభ్యులు
అభిమాన నాయకులు మా యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
BOSS
రాయని ఆత్మరావు (చిన్న)
సర్పంచ్, చిన్నగంజాం
పర్చూరు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు
చెరుకూరి రాఘవయ్య
చిన్నగంజాం గ్రామ టిడిపి అధ్యక్షులు
సోపిరాల, చిన్నగంజాం (మం)


ప్రజా సేవకులు, నిరంతర శ్రామికులు,
అభివృద్ధి ప్రధాత, మా యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
HAPPY Birthday
BOSS
కొండ్రగుంట శ్రీహరి
బాపట్ల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు
గొనసపూడి, చిన్నగంజాం (మం)
నక్కల రాఘవ
బాపట్ల జిల్లా టి.డి.పి. ప్రధాన కార్యదర్శి
కడవకుదురు, చిన్నగంజాం (మం)


జననేతకు
జన్మదిన
శుభాకాంక్షలు
పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు
అభివృద్ధి ప్రధాత, నిత్యశ్రామికులు, పేద ప్రజల ఆశాజ్యోతి
మా యంగ్ & డైనమిక్ లీడర్, పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Happy
BIRTHDAY
Sri Yeluri Sambasiva Rao Sir
నాయుడు హనుమంతరావు
టిడిపి మండల అధ్యక్షులు
ఇంకొల్లు
గుంజి వెంకట్రావు
ఏ.యం.సి. ఛైర్మన్, పర్చూరు
కరి శ్రీనివాసరావు
పి.ఏ.సి.ఎస్. ఛైర్మన్
వలేరు మార్క్
టిడిపి టౌన్ ప్రెసిడెంట్


నేడు జన్మదినోత్సవం జరుపుకొనుచున్న సేవాతత్పరులు,
అభివృద్ధి ప్రదాత, పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు
స్వాతంత్ర్య సమరయోధులకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
నియోజకవర్గ ప్రజలకు
77వ గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
అభివృద్ధి పథంలో
ఇంకొల్లు గ్రామ పంచాయితీ
ఇంకొల్లు గ్రామ పంచాయితీ
కార్యాలయం మరియు సిబ్బంది
ఏజర్ల ప్రసన్న సర్పంచ్

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ఆయుర్వేద వైద్యశాల నూతన భవనానికి శంకుస్థాపన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆయుర్వేద మందుల చికిత్స ఫలితాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు తెలియజేయుటకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుర్వేద మందులకు ప్రాధాన్యత ఇస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ సోదరులు టిడిపి నేత శివప్రసాద్ తెలియ జేశారు. ఆదివారం మండల కేంద్రమైన నిజాంపట్నం ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో ఆయుష్మాన్ నిధులతో 22 లక్షల వ్యయంతో ఆయుర్వేద వైద్యశాల నూతన భవనానికి శివప్రసాద్ భూ పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ మందుల తో పాటుగా ఆయుర్వేద మందులు కూడా రోగానికి మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. మన పూర్వీకులు అప్పటి కాలంలో ఆయుర్వేద మందు లతోనే రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకునే వారిని ఆయన గుర్తు చేశారు. ఈ వైద్యశాల భవనాన్ని రెండు నెలలో నాణ్యత పరిమాణాలతో పూర్తి చేసి మంత్రి అనగాని సత్య ప్రసాద్ చేతుల మీదగా ప్రారంభం చేసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. జడ్పి టిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మరియు అగ్నికుల క్షత్రియ రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ లు మాట్లాడుతూ నిజాంపట్నం గ్రామంలోని ఉన్న ప్రభుత్వ వైద్యశాల భవనాలు రెండు కూడా తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే నిర్మించబడ్డాయని వారు గుర్తు చేశారు. పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమేనని వారు చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో పదిమందికి ఉపయోగకరమైన పనులు అభివృద్ధి సంక్షేమాలు ఏవైనా సరే అడిగిన కొద్ది రోజులలోనే సేంక్షన్ చేయించి అవి మన ముందుకు తీసుకు రాగలిగే సత్తా ఉన్న నాయకులు మన అన్న మంత్రి అనగాని సత్యప్రసాద్ అని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రేపల్లె నియోజకవర్గ పి ఓ సి మత్తి భాస్కరరావు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం మురాహరి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు డి. వెంకటేశ్వరరావు (డివిఆర్), కేసన రామకృష్ణ, నిజాంపట్నం టౌన్ పార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబు, టిడిపి సీనియర్ నాయకుడు మరియు ఫైబర్ బోట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు గోపి, వైద్య అధికారులు స్వప్న, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



## సూర్య భగవానుడి అవతారంలో శ్రీనివాసుడు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి విశేష అభిషేకాలు, పూల అలంకరణలు, హారతుల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామి అస్వ వాహనములపై సూర్య భగవానుడి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేషాలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. అర్చక స్వాములు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో తహసిల్దార్కార్యాలయం నుండి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ జగదీష్ రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.




## ఓటుతోనే బాధ్యతాయుతమైన ప్రభుత్వం

పర్చూరు, మేజర్‌న్యూస్:16వ ఓటర్ దినోత్సవం సందర్భంగా పర్చూరులో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిచారు తోలుత విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్థానిక బొమ్మ సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న మాట్లాడుతూ. ఓటు హక్కు ఉన్న భారతీయులందరూ ఓటు హక్కు వినియోగించుకుని బాధ్యతాయుతమైన స్వచ్ఛమైన ప్రభుత్వాన్ని. ఏర్పాటు చేయటానికి అందరికీ తెలియజేయడం కోసం భారత ఎన్నికల సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా చేరి ఓటు హక్కును వినియోగించుకోవాలని. ఈసందర్బముగా అన్నారు ఈ కార్యక్రమములో పర్చూరు తాసిల్దార్ పి బ్రహ్మయ్య, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత, పర్చూరు వీఆర్వో శ్రీనివాసరావు, మండల విఆర్వోలు, బి ఎల్ వోలు అంగన్వాడీ కార్యకర్తలు. ప్రధానోపాధ్యా యుడు మోదుగుల నాగిరెడ్డి ,విద్యార్థిని విద్యార్థులు, హైటెక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు నగరంలో హిందూ సమ్మేళనం



నగరం, మేజర్‌న్యూస్: హిందువులు కులభేదాలు లేకుండా ఐక్యంగా ఉండాలని, ఈ ఐక్యత సాధించేందుకు నేడు అనగా సోమవారం సాయంత్రం గం.3లకు మండల కేంద్రమైన నగరం మెయిన్ సెంటర్లో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా బాలవికాస్ కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి తెలిపారు. ఆదివారం నగరంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తి పెంపొందించేందుకు పంచ పరివర్తన ద్వారా బలోపేతం చేయటం, పర్యావరణాన్ని రక్షించేందుకు సమ్మేళనం దోహదపడుతుం దన్నారు. ముఖ్య అతిథిగా తెనాలి శరణాగతి గోష్ఠి నరేంద్ర రామానుజ దాస స్వామీజీ పాల్గొంటారని, ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రజల వద్దకే పరిపాలన అనె నినాదంతో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా నాయకులు పనిచేస్తున్నారని టిడిపి నేత అనగాని శివప్రసాద్ తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం నిజాంపట్నంలోని ఆయుర్వేద వైద్యశాల నూతన భవనానికి శంకుస్థాపన చేయటానికి నిజాంపట్నం సందర్శించిన శివప్రసాద్ అక్కడి నుండి మండలంలోని వివిధ అనారోగ్య కారణాలవల్ల ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 17.34 లక్షల రూపాయల (సీఎం ఆర్ఎఫ్) చెక్కులను 8 మంది లబ్ధిదారులకు అందజేశారు. జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మరియు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణలు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఒక్క రూపాయి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన రేపల్లె నియోజకవర్గం మత్తి భాస్కరరావు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గుర్రం మురాహరి, మండల పార్టీ అధ్యక్షుడు డి. వెంకటేశ్వరరావు (డివిఆర్), కేసన రామకృష్ణ, నిజాంపట్నం టిడిపి అధ్యక్షులు ఖాదర్ బాబు, ఫైబర్ బోట్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టిడిపి సీనియర్ నాయకులు నాయుడు గోపి, నిజాంపట్నం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు నరేష్ యాదవ్, రబ్బాని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ




రేపల్లె మేజర్ న్యూస్: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా మంచి ప్రజాస్వామ్యాన్ని ఎన్నుకోవచ్చని ఆర్డిఓ ఎలెక్టోరల్ రిజిస్టర్ ఆఫీసర్ (ఈ ఆర్ ఓ) ఎన్ రామలక్ష్మి అన్నారు. ఆదివారం 90 – రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో 16వ అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ రిజిస్టర్ ఆఫీసర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి ఆధ్వర్యంలో రేపల్లె రాజ్యలక్ష్మి థియేటర్ నుండి ఏ బి ఆర్ డిగ్రీ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏబీఆర్ డిగ్రీ కాలేజీ నందు జరిగిన సమావేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్లను సన్మానించగా, వివిధ పోటీలలో విజే తలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదా నం చేశారు. అలాగే ఉత్తమ సేవలు అం దిం చిన అధికారులకు బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ఎల్ ఓ) లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు, నిజాం పట్నం, నగరం, చెరుకుపల్లి,రేపల్లె, రేపల్లె అర్బ న్‌లో ఉన్న వంటవంటి ఏ ఈ ఆర్ వో లు,సూ పర్వైజర్లు బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో జాతీయ ఓటర్ల దినోత్సవం



నగరం, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో రంగోలి, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఆదివారం కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. కళాశాల నుంచి మెయిన్ సెంటర్ వరకు ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులచే మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, డిప్యూటీ తహశీల్దారు మోహనరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవి శివయ్య, రెవెన్యూ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వరలక్ష్మీ వైద్యశాల ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం సెంటర్ నందు వరలక్ష్మి వైద్యశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందని డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 9 మంది నిపుణ వైద్యులు పాల్గొని వివిధ విభాగాల్లో 350 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. అవసరం అయిన వారికి ఉచితంగా రక్తం పరీక్షలు నిర్వహించారు. అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ , డాక్టర్ శ్రీరామ ఆంజనేయులు, డాక్టర్ సి. హెచ్. భాను ప్రసాద్ , డాక్టర్ ఉప్పాల విద్యాసాగర్ , డాక్టర్ మర్రి అనూష దీప్తి , డాక్టర్ కాటూరి శ్రీనివాసు, డాక్టర్ యం. వెంకట రమణ, డాక్టర్ బడుగు శ్రీకృష్ణ మరియు డాక్టర్ పొన్నూరు శ్రీనివాసరావు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నారాయణస్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు

సి. ఎస్. పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం నందు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కె. చిన ఆదినారాయణ అధ్వర్యంలో స్వామివారికి పంచా మృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను దేవస్థా నం ప్రధాన అర్చకులు యం. ప్రసాదుశర్మ నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రథసప్తమి సంద ర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీనారాయణ స్వామిని నెలకొల్పి సూర్యభగవానునికి పూజలుచేసి దేవస్థానం ఆవరణలో ప్రదక్షిణలు నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం సందర్భంగా శీలంవారిపల్లె గ్రామానికి చెందిన దుగ్గని వెంకటేశ్వర్లు లక్ష్మీప్రసన్న దంపతులు కుటుంబసభ్యులు స్వామివారికి మహానైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం: ఆర్డీవో

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలని ఓటు ఉన్న ప్రతీ ఒక్కరూ కూడా ప్రతీ ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి తెలిపారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల నమోదు అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి కనిగిరి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణములో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు అందరూ తమ ఓటు హక్కుని ఎన్నికల సమయంలో వినియోగించుకోవాలన్నారు. యువతను ఉద్దేశించి ఓటు హక్కు విలువలను, ప్రాధాన్యతను గురించి తెలియజేశారు. సదరు వేడు కలలో కనిగిరి నియోజకవర్గం స్థాయి పరిధిలోని విద్యార్థులకు మూడు రోజులకు ముందుగా జూనియర్ స్థాయి, సీనియర్ స్థాయి పరిధిలో నిర్వహించిన క్విజ్, డెబిట్ పోటీలకు సంబంధిం చి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజే యడం జరిగింది. అలాగే సీనియర్ సిటి జన్ పెన్షన్ల ఓటర్లను, నూతనంగా ఓటు పొందిన యువ తను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నర్రా జయలక్ష్మి, ఏఎస్ఓ రమణారెడ్డి, ఎన్నికల ఉప తహసిల్దార్ రవిచంద్ర, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, విద్యాధికారి నారాయణరెడ్డి, రామ్ రెడ్డి, హైస్కూల్ హెడ్మాస్టర్ సంజీవరావు, బూత్ లెవెల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సీమంతం వేడుకల్లో గంగసాని

పామూరు, మేజర్‌న్యూస్: బెంగుళూరు హూడి సర్కిల్‌లోని ఆంధ్ర గ్రాండ్ భగినీ రెసిడెన్సీలో నేతిపూడి కుటుంబానికి చెందిన పందిటి తిరుపతయ్య-జయలక్ష్మి కుమార్తె వసంతకు నిర్వహించిన శ్రీమంతం కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ పాల్గొని నవకాంత్, వసంత దంపతులకు హృదయపూర్వక ఆశీస్సులు అందించారు. కుటుంబ సమేతంగా పాల్గొన్న గంగసాని కుటుంబం తమ కుమారులు రితేష్, యతీంద్రలతో కలిసి శ్రీమంతం కార్యక్రమంలో ఆశీస్సులు అందించారు.



## ఆటో బోల్తా పడి పలువురికి గాయాలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని ముడివేముల సమీపంలో జాతీయ రహదారిపై కూరగాయల ఆటోను బొలెరో వాహనం ఢీకొట్టింది. కూరగాయల ఆటో లో ఉన్న కొందరికి గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రు లను హైవే అంబులెన్స్ సహాయంతో వినుకొండ తరలించారు.




## ఉత్తమ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి గా లవన్న

పర్చూరు, మేజర్‌న్యూస్: 16వ. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పర్చూరు నియోజకవర్గ ఉత్తమ ఉత్తమ ఎలెక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి గా లవన్న ఉత్తమ సహాయ ఎలెక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా పర్చూరు తాసిల్దార్ పి. బ్రహ్మయ్య ఉత్తమ బూత్ లెవెల్ అధికార సూపర్వైజర్ గా శ్రీ శరత్. ఉత్తమ బూత్ లెవెల్ అధికారులుగా ఎం కవిత బి చైతన్య. ఆదివారం జరిగిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిని. సహచర ఉద్యోగులు అభినందించారు.



## అద్దంకి కళాసాగర్ వ్యవస్థాపక కార్యదర్శి 'పంతంగి'కి సత్కారం

కొరిశపాడు మేజర్‌న్యూస్: విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో, క్రాంతి టైర్స్ అధినేత పాటిబండ్ల రంగారావు ఆర్థిక సౌజన్యంతో ప్రతిభా మూర్తులు- మధుర స్మృతులు 51వ సభ బంగ్లా రోడ్డు లోని చిన్ని శాంతయ్య - పిచ్చమ్మ గార్ల సేవాసదన్ లో నందమూరి తారక రామారావు స్మారక కళా వేదికలో జరిగినది. ఈ సభకు నంది పురస్కార గ్రహీత పిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. తొలుత ఆర్టీసీ డిఎం బెల్లం రామ్మోహనరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రతిభా మూర్తులకు నివాళి అర్పించారు. ఈ సభలో భారత పార్లమెంట్ లో తొలి ప్రతి పక్ష నాయకుడు, పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవిత విశేషాలను సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు కొండారెడ్డి వివరించారు. సుందరయ్య మహోన్నత మైన నాయకుడని ఆయన చూపిన మార్గంలో ఇప్పటి తరం నాయకులు నడవాలని పేర్కొన్నారు. సినీ హాస్య నటుడు ఎమ్మెస్ నారాయణ జీవిత విశేషాలను లక్కరాజు శ్రీనివాసరావు వివరి ఓంచారు. అనంతరం అద్దంకి కళాసాగర్ వ్యవస్థాపక కార్యదర్శి పంతంగి వెంకట సీతా రామాం జనేయులుని ఘనంగా సత్కరించారు.



## ఘనంగా ప్రారంభమైన గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఆదర్శ హై స్కూల్ ఆవరణలో 77 వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు కొత్త శోభనందుకున్నాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదర్శ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఆదర్శ విద్యార్థులు చేపట్టిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సుమారు 100 మంది విద్యార్థినీ విద్యార్థులు జాతీయ జెండా రంగులతో కూడిన దుస్తులను ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. క్రీడా ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు వేరువేరుగా భారత దేశ పట నమునాలతో నిలచి తమ దేశభక్తిని ప్రదర్శించారు. మైదానంలో పర్యావరణానికి హాని కలుగని రీతిలో గడ్డితో, పూలతో, రంగురంగుల ముగ్గులతో తీర్చిదిద్దిన 77వ రిపబ్లిక్ డే ఆర్ట్ వర్క్ చూపరులను ఆకట్టుకున్నదని పాఠశాలకు కరస్పాండెంట్ తోటకూర విజయ భాస్కర్ ప్రశంసించారు. అందరికీ రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## రథసప్తమి వేడుకలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా ఆదివారం సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రామకృష్ణ మందిరంలో సూర్యభగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ అనంతరం ఆదిత్య హృదయం పారాయణం చేశారు. పట్టణ పురోహితులు ఓరుగంటి సత్యనారాయణ శాస్త్రి రథసప్తమి సందర్భంగా సూర్యభగవానికి ప్రత్యేక పూజలు నిర్వహించడానికి హాజరైన నలుగురి దంపతులు చేత, వేదమంత్రోచ్ఛారణతో సూర్య భగవానుడి పూజా కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరి శ్రీనివాసరావు, తమ్మన బ్రహ్మానందం, ముంజంపల్లి రామ్మూర్తి, దోగిపర్తి యానాదిశెట్టి, మాదాల శ్రీనివాసరావు పూజా కార్య క్రమములో పాల్గొన్న దంపతులు చెన్నుపాటి శ్రీనివాసరావు రాధిక, మండవ వెంకట సుబ్బారావు కళ్యాణి, గట్టా శివరామకృష్ణ, అద్దంకి ఏడుకొండలు దంపతులు పాల్గొన్నారు. అనంతరం 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## పి.జి.ఆర్.ఎస్ తాత్కాలిక రద్దు

సూర్యప్రతినిధి, బాపట్ల

ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్నిజనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దూరప్రాంతాల నుండి రాదలిచిన వారు ఈ విషయాన్ని గమనించాలని ఎస్పీ తెలిపారు.





## ఆలయంలో అన్నదానం ప్రారంభించండి

### హైకోర్టు న్యాయమూర్తి హరిహరనాథశర్మ సూచన

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: విశేష పేరు ప్రఖ్యాతలు కలిగిన శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తే భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుందని ఈ పథకం ద్వారా దూర ప్రాంత భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని దేవాలయ ఆర్థిక పరిస్థితినిబట్టి అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తే బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి అవధానం హరిహరనాథ శర్మ విఐపి విజిటర్స్ డైరీలో సూచించారు.ఆలయంలో జరుగుతున్న శ్యామల నవరాత్ర కార్యక్రమాలలో కుటుంబ సమేతంగాపాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి ఎమ్మార్వో ధూళిపూడి వెంకటేశ్వరరావు చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ పాల్గొన్నారనీ దేవస్థానం ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.



## బగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు రెవెన్యూ జిపి సుష్మ కుటుంబ సభ్యులు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానం నవరాత్రులు పురస్కరించుకొని హైకోర్టు రెవెన్యూ జిపి శ్రీమతి సుష్మా రామకృష్ణ కుటుంబ సమేతంగా విచ్చేసిఅమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు జరిపించారు.ఈ కార్యక్రమాలలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి ఎమ్మార్వో ధూళిపూడి వెంకటేశ్వరరావు చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ పాల్గొన్నారనీ దేవస్థానం ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## చేతిరాత పోటీలలో మొదటి బహుమతి విద్యార్థులు

యద్దనపూడి , మేజర్‌న్యూస్: గుంటూరు ఏసీ కాలేజీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చేతిరాత పోటీలలో యద్దనపూడి మండలం సురవరపు గ్రామానికి చెందిన బొల్లాపల్లి చరణ్ తేజ్, మొదటి బహుమతి సాధించగా 2వ తరగతి విద్యార్థిని బొల్లాపల్లి నేహిత రెండో బహుమతి సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీ రామ్మోహన్ రావు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు టీచర్లు పాల్గొన్నారు.



## టైక్వాండోలో మాజీ ఎంపి మోపిదేవి గన్‌మెన్ విజయ్ కుమార్తె, కుమారుడికి గోల్డ్‌మెడల్

రేపల్లె, మేజర్‌న్యూస్: ఏపీ స్టేట్ కిడ్స్ అండ్ ఫెడరేషన్ కప్ టైక్వాండో పోటీలలో మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు గన్ మెన్ విజయ్ కుమారుడు, కుమార్తె సబ్ జూనియర్ కేటగిరి నందు గోల్డ్ మెడల్ సాధించారు. మల్లెల రంజయు లోచన్, మల్లెల నిక్షిప్త విజయ్ సబ్ జూనియర్ కేటగిరి నందు గోల్డ్ మెడల్ సాధించి జైపూర్ లో జరిగే నేషనల్ టోర్నమెంట్ కు అర్హత పొందారు. టైక్వాండో కిడ్స్ చాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన చిన్నారులను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, మోపిదేవి హరినాథ్ బాబు,ప్రసాదం వాసుదేవరావు లు అభినందించారు.



## 31న దేవాలయాల్లో హుండీల లెక్కింపు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోల గ్రామంలో కల మూడు దేవాలయాలలో అనగా శ్రీ లింగోద్భవ స్వామి వారీ దేవస్థానము,శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం, శ్రీ బండ్లమ్మ అమ్మవారి దేవస్థానములలో జిల్లా ఎస్పీ సూచనలు అనుసరించి హుండీల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఆసక్తికర భక్తులు మగవారు లుంగీ టవలు ధరించిఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనవచ్చునని గ్రూపు దేవస్థానంలో ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.


జన్మదిన శుభాకాంక్షలు
అభివృద్ధి ప్రధాత, పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్యశ్రామికులు,
పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు మా డైనమిక్ లీడర్
పర్చూరు శాసనసభ్యులు
LEADER
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని,
మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ....
Happy
BIRTHDAY
Yeluri Sambasiva Rao Garu
పాలేరు రామకృష్ణ
టి.డి.పి. రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, ఇంకొల్లు


అభివృద్ధి ప్రధాత, పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్యశ్రామికులు,
పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు మా డైనమిక్ లీడర్
పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
మీరు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని,
మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ....
Happy BIRTHDAY
MLA Sir...
కామినేని జనార్ధన్
మార్టూరు పట్టణ టి.డి.పి. అధ్యక్షులు
షేక్ అబ్దుల్ రజాక్
రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ
కోటపాటి సురేష్
టి.డి.పి. నాయకులు, కోనంకి పర్చూరు నియోకవర్గం, బాపట్ల జిల్లా.
మిన్నెకంటి రవికుమార్
తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజుపల్లి, పర్చూరు నియోజకవర్గం

# జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణం ఎమ్మార్వో ఆఫీసు నందు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. అధికారులు, పట్టణ నాయకులు ఎమ్మెల్యేకి సాగర స్వాగతం పలికారు. ఓటర్స్ డే సందర్భంగా జడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవోలు, ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంశ పత్రం అందించి వారిని అభినందించారు ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం సీనియర్ ఓటర్స్‌కి, కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న వారికి సన్మానించారు. జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అధికారులు, ప్రజలతో ర్యాలీలో పాల్గొన్నారు. చివరగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అందరికీ జాతీయ 16వ ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఓటు అనేది ఎంతో అమూల్యమైనది అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు పొందడం ప్రతి పౌరుడి బాధ్యత, ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం మన నియోజకవర్గంలో ప్రస్తుతం 2,41,000 ఓటర్లు ఉన్నారు. 18 సం.నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి, ప్రాంతానికి గాని మన భవిష్యత్తులో గాని మన దేశానికి గాని కావలసినటువంటి వ్యక్తులను ఎన్నుకోవడం ద్వారా ఈ దేశము సుభిక్షంగా సమగ్ర అభివృద్ధి చెందేలాగా ముందుకు పోయేదానికి వీలుంటుంది కాబట్టి విజ్ఞప్తి చేసేదేంటంటే 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా వారి ఓటు హక్కు ను వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్య దేశంలో మనం అన్ని విధాలుగా ఓటు వినియోగించుకోవడం ద్వారా ముందుకు పోగలుగుతాం అని తెలిపారు.



## వల్లూరమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లూరమ్మ తల్లికి రథసప్తమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిచి తీర్థ ప్రసాదములు స్వీకరించినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. తెల్లవారుజాము నుండి దూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరి వల్లూరమ్మ తల్లిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయినట్లు దేవాలయ ఈవో రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొజ్జ శ్రీనివాసులు, ధర్మకర్తల మండల సభ్యులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులను పరామర్శించిన కదిరి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ తిమ్మరాజుపల్లెకు చెందిన మాజీ జడ్పిటిసి దర్శి నాగేశ్వరరావు ఇటీవల అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఆదివారం దివంగత నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి కుమారులు పార్థసారథి, రవిచంద్రలను, కుటుంబసభ్యులను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు, కె.వి.ప్రకాశరావు, సత్యనారాయణ, దర్శి కృష్ణయ్య, పందిళ్ళ ఎల్లయ్య, దర్శి ప్రకాశం, దర్శి ఆదినారాయణ, మునగల నారాయణరెడ్డి, కొట్టే శ్రీనివాసులు, డి.పాపారావు, డి.పోలయ్య తదితరులు ఉన్నారు.



## భారత్ మహాన్ అవార్డు అందుకున్న ఖాసింవలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో భారత్ మహాన్ ఎగ్జిక్యూటివ్ సర్వీస్ అవార్డు సేవా సంస్థ వారు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేసిన వారికి గుర్తించి సేవా సంస్థల వ్యవస్థాపనకులను సన్మానించడం జరిగింది. ఈ సన్మానానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ నంద్యాల కాశిం వలిని సన్మానించారు. సంస్థ సేవలకు గుర్తింపుగా మేరా భారత్ మహాన్ ఎక్స్యూటివ్ సర్వీస్ అవార్డు 2026 మార్కాపురం వారు మెమొంటో శాలువాతో సన్మానించడం జరిగింది.



## రంగలక్ష్మమ్మకి ఎమ్మెల్యే ముత్తుముల ఘన నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో స్వర్గస్తులైన మాజీ సర్పంచ్ కొటా రంగలక్ష్మమ్మ (70) మృతి పట్ల గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య తదితరులు నివాళులర్పించారు.

## శ్రీభగీరథ సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే




గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నిక కాబడిన శ్రీ భగీరథ సంఘ కమిటీ సభ్యులు అందరూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని అధ్యక్షులు గిద్దలూరు మద్దులేటి, సంఘ సభ్యులు కలిసి వారి చేతుల మీదుగా శ్రీ భగీరథ సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది సంఘం సభ్యులతో మాట్లాడతూ ముందుగా మీ సంఘం సభ్యులకు శుభాకాం క్షలు తెలియ చేశారు. మీ సంఘం అభివృద్ధి కి ప్రజలకు ఎటువంటి సహాయ సహకారం కావాలి అన్నా నా పూర్తి మద్దతు ఉంటుంది అని తెలిపారు. అనంతరం సంఘం సభ్యులు శాలువా పూలమాలతో ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో గిద్దలూ రు రాచర్ల సంఘం అధ్యక్షులు గిద్దలూరు మద్దు లేటీ ప్రధాన కార్య దర్శి పసుపుల రామాంజ నేయు లు,కోశాధికారి జూటూరి చిన్నసుబ్బ రాయుడు ఉపాధ్యక్షులు కొప్పుల చిన్న నరసిం హులు, గౌరవ అధ్యక్షులు మజ్జారి రాములు, గిద్దలూరు మండల అధ్యక్షులు పోలేబోయిన చిన్న పాండు, ఉపాధ్యక్షులు ఇప్పాల వెంకటే శ్వర్లు, సహకార్య దర్శులు కాకర్ల శ్రీనివాసులు మరియుకొమరోలు శ్రీనివాసులు, కాకర్ల కాశయ్య,గండు మోహన్ వెంకటేశ్వర రావు, మజ్జారి రామసుబ్బయ్య, కొప్పుల పెద్ద నరసిం హులు, చౌడబోయిన వెంకట రమణ, కొప్పుల వీరనారాయణ, కాకర్ల వెంకటే శ్వర్లు, కాకర్ల రవికుమార్, కాకర్ల చంద్రశేఖర్ తదితరులు ఆవిష్కరణ పాల్గొన్నారు.

## టిడిపి పార్లమెంట్ కమిటీ సమావేశంలో నాగిశెట్టి





సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో పార్లమెంట్ టిడిపి ప్రధానకార్యదర్శి కె.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యవర్గ పరిచయ సమావేశంలో పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి చెన్నమ్మ మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించినందుకు ఎమ్మెల్యే ఉగ్రకు ఎన్.సి.మాల కొండయ్య దంపతులు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలిపి టిడిపి అభివృద్ధికి తమవంతు శక్తివంచన లేకుండా కృషిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి సహచర కార్యవర్గ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని అదేవిధంగా సమన్వయంగా పార్టీఅభివృద్ధికి మరింత కృషిచేయాలని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి దంపతులకు సూచించారు.

## వైభవంగా చెన్నకేశవ స్వామి రథసప్తమి



వేటపాలెం, మేజర్‌న్యూస్: రథ సప్తమి సందర్భంగా వేటపాలెం మండలం రావురిపేట గ్రామంలో శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత చెన్నకేశవ స్వామివారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై అధిరోహించి గ్రామ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మాడ వీధులన్నీ గోవింద నామస్మరణతో మారుమోగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కొత్త వాసు, ధోగిపర్తి బాలకృష్ణ, ఆత్మకూరు సుబ్బారావు, గట్టా రమేష్, అనుమాలశెట్టి సురేష్, ప్రకాష్, కొత్త వెంకటనారాయణ, మనోజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.




## ఉత్తమ బిఎల్‌ఓగా మెడబలిమి చందన

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటరు నమోదు ప్రక్రియను నిబద్ధతతో అంకితభావంతో నిర్వహించిన సేవలకు గుర్తింపుగా మండలంలోని చింతలపాలెం గ్రామపంచాయతీకి చెందిన బూత్ నెంబర్ 256 బిఎల్‌ఓ మెడబలిమి చందన నాగమణి ఉత్తమ బిఎల్‌ఓగా ఎంపికయ్యారు. నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఓటర్ల నమోదు, సవరణలు, అవగాహన కార్యక్రమాలు, ఎన్నికల నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన విధానాన్ని గుర్తించి జిల్లా ఎన్నికల యంత్రాంగం ఈ గౌరవాన్ని అందించింది. గ్రామ స్థాయిలో ప్రతి ఓటరు హక్కు సురక్షితంగా ఉండేలా నిరంతరం కృషి చేసిన ఆమె సేవలు అధికారుల ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్భంగా మెడబలిమి చందన నాగమణి మాట్లాడుతూ నేషనల్ ఓటర్స్ డే రోజున జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా ఉత్తమ బిఎల్‌ఓ అవార్డు అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డుకు తనను ఎంపిక చేసిన రెవిన్యూ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## 10 కిలోమీటర్ల నడక పందెంలో ప్రథమ బహుమతి సాధించిన బాపట్ల వాసి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆరోగ్యం కోసం నడక అనే నినాదంతో ఆదివారం గుంటూరులో విద్యానగర్ లోని ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల కార్యాలయంలో 17వ 10కే వాక్ నిర్వహించారు. పది కిలోమీటర్ల నడక పందెం 45 సంవత్సరాల పైబడిన వారికి జరిగింది. ఈ పందెంలో బాపట్ల కు చెందిన బండి శ్రీనివాసరావు ప్రథమ బహుమతి సాధించారు. ప్రథమ బహుమతి వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, సినీ దిగ్గజం నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ మొదటి బహుమతి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, సినీ యాక్టర్ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈనెల 30 నుంచి ఫిబ్రవరి రెండో తారీకు వరకు రాజస్థాన్లోని అజ్మీర్లో జరిగే నేషనల్ మాస్టర్స్అదిలాటిక్స్లో పాల్గొనేందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

# కారు బోల్తా... నలుగురికి తీవ్ర గాయాలు

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని భోధన పాడు గ్రామం వద్ద ఆదివారం కారు బోల్తా పడి నలుగురికి తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులు హైదరాబాదు నుంచి వెలిగండ్ల మండలం రాళ్లపల్లి దగ్గర గుంటేయ్య స్వామి గుడికి మొక్కులు తీర్చుకునేందుకు కారు మరొక వాహనంలో వెళుతుండగా కురిచేడు మండలం బోధనంపాడు కొండ వద్దకు రాగానే వీరు ప్రయాణిస్తున్న కారుకు అడవి పంది అడ్డు రావడంతో దానిని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గోతిలో బోల్తా పడింది ఈ



ప్రమాదంలో తెల్లగండ్ల గురమ్మ, మగటి పద్మ, ఎగటి లక్ష్మమ్మ, డేగ వెంకట రమణమ్మ, చిన్న బాబు గోపి వీరందరికీ తీవ్ర గాయాలు తగిలాయి. ఈ సంఘటన గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న కురిచేడు 108 సిబ్బంది పైలట్ వెంకటప్పయ్య ఈఎంటి యోహాను లు ప్రమాద స్థలానికి చేరుకొని వీరందరినీ దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట తరలించినట్లు బంధువులు తెలిపారు. వీరి స్వగ్రామం నకరికల్లు మండలం నరసింగపాడు గ్రామానికి చెందిన వారు కాగా ఉపాధి రీత్యా హైదరాబాదులో నివాసం ఉంటున్నట్టు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## పెద్ద చెరువుని మంచినీటి చెరువుగా నిర్మాణం చేపట్టాలి

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలో నాగార్జునసాగర్ పలు గ్రామాల గుండా వెళ్తున్నప్పటికీ మండలంలోని కొన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కారణం సరేనా ప్రణాళిక లేకపోవుటయే. తొమ్మిది కోట్లు ఖర్చు చేసి మండలంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించలని ప్రభుత్వం యుచిస్తే అది కేవలం కొంతమంది స్వార్థం కోసం ఆ పథకానికి సమర గీతం పాడారు. కురిచేడు నుండి పొట్లపాడు గ్రామం దాకా సాగర్ జలాలని తీసుకెళ్లి అక్కడనుండి తిరిగి కురిచేడు మండల త్రాగునీటి అవసరాల తీర్చాలని నిర్ణయించారు. అలా ఆ పథకం తప్పు దారిలో వెళ్తుందని పదేపదే వార్తలు గుర్తించిన, ప్రజలు తమ అభిప్రాయాన్ని అధికారులు చెప్పిన ఆ స్వార్థ రాజకీయ నాయకులు మాత్రం పెడచెవులు పెట్టి తమ అనుకున్నది చేశారు. 9 కోట్లు ఖర్చుపెట్టి పొట్లపాడు చెరువులో ట్యాంక్ నిర్మించారు ఒక్క చుక్క కూడా ప్రజలు దాహార్తి ఈ పథకం ద్వారా తీరలేదు. కనీసం అంటిపెట్టుకున్న పొట్లపాడు గ్రామంలో ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటే ఆ పథకం ఎంత ఫెయిల్యూర్ అయిందో అర్థం చేసుకోవచ్చు. అలాగే ఇప్పుడు పెద్ద చెరువు నీటిని త్రాగునీటిగా మల్చగరిగితే మండలంలో త్రాగునీటి సమస్య పూర్తిగా పరిష్కరించుకోవచ్చని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గమనించి ఇప్పటికైనా తగిన పథకం రచించి మంచినీటి సమస్యను శాశ్వతంగా తీర్చగలగాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌కు బెస్ట్ అవార్డ్

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కురిచేడు మండల ఇన్చార్జ్ తాసిల్దార్ శ్రవణ్ కుమార్ కు బెస్ట్ అవార్డు ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ క్షేత్రం మీదుగా అందుకున్నారు. తాసిల్దార్ శ్రవణ్ కుమార్ ఎప్పుడు బాధ్యతల్లో చురుగ్గా ఉంటూ ప్రభుత్వం తన శాఖకు నిర్దేశించిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేసి అందరికంటే ముందు ఉండటంలో ఆయనకు ఆయనే సాటి అని తన సిబ్బంది అవార్డు తీసుకున్న తాసిల్దార్ శ్రావణ్ కుమార్ పై ప్రశంసల జల్లు కురిపించారు. ఒక వ్యక్తి తన విధుల్లో అలసత్వం చూపకుండా చురుగ్గా బాధ్యతలు నిర్వహిస్తుంటే అతనికి తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఆయనతో పనిచేస్తుంటే తమ కూడా చాలా సంతోషంగా ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దర్శి మండల తాసిల్దార్ శ్రావణ్ కుమార్‌కు ఉత్తమ ఎఇఆర్ఓ అవార్డు లభించింది. ఓటరు జాబితాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినందుకు గుర్తింపుగా ఈ అవార్డును జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ దర్శి తాసిల్దార్ శ్రావణ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌ను అభినందించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రజలందరి

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో అన్ని గ్రామ పంచాయతీ పరిధిలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఆ గ్రామ ప్రజలందరికీ కురిచేడు మండల ఇఓఆర్‌డి రాజు ఓ ప్రకటనలో తెలియజేశారు. రోడ్డు వెంట వ్యర్థపదార్థలు వెయ్యొద్దని అలా వేయడ వల్ల చుట్టుపక్కల వారికి వ్యాధులు సోకే అవకాశం ఉందని మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోడ్లపై పడి వేసిన వారికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ప్రజలు చేతిలో ఆయుధం ఓటు



కురిచేడు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 103-దర్శి అసెంబ్లీ నియోజకవర్గం నందు గల దర్శి పట్టణములో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎస్.జాన్సన్ అధ్యక్షతన ఓటర్ల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం తహశిల్దార్ కార్యాలయం నుండి డిఎస్పీ ఆఫీస్ వరకు విద్యార్థులతో స్లోగన్ చెబుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. గడియార స్తంభం వద్ద మానవహారంగా నిలబడి, ఓటర్ల ప్రధాన్యత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎస్.జాన్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకుని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ యం.శ్రావణ్ కుమార్ , మండల విద్యాధికారి రమాదేవి, మండల గవర్నమెంట్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంఘ సేవకులు జివి.రత్నం, ఎలక్షన్ డిప్యూటీ తహశిల్దార్ టి.దేవప్రసాద్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస ప్రసాద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా నాగూర్ మీరా దర్గా గందోత్సవం

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కురిచేడులో నాగూర్ మీరా దర్గా గందోత్సవ కార్యక్రమాన్ని శనివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. భక్తులు తెల్లవారు జామునే లేచి తల స్నానాలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. కురిచేడు గ్రామ ప్రజలు కుల మాతాలకతీతంగా నాగూర్ మీరా దర్గా గందోత్సవ తిరుణాలని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. హిందూ ముస్లింలు కలిసి నాగురు మీరా దేవుని కొలుచుకుంటూ అతని యొక్క ఆశీస్సులతో మంచి ప్రతిఫలాలు పొందుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. 82వ నాగురు మీర స్వామి తిరుణాల మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో విశ్వాసం తో జరుపుకొని గ్రామం తరపున రాత్రికి భక్తులకు అన్నదాన కార్యక్రమం సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. నాగూర్ మీరా స్వామి పిలిస్తే పలికే దేవుడని కష్టాలు వచ్చినప్పుడు బాధతో దేవుణ్ణి ప్రార్థిస్తే వెంటనే కష్టాలు తొలగిపోతాయని భక్తులు విశ్వాసం. కోరిన వారికి కొంగు బంగారంలా కోర్కెలు తీర్చే దేవుడు కనుక కులమతాలకు అతీతంగా హిందూ ముస్లింలు బేధాప్రాయాలు లేకుండా అందరూ కలిసి ఈ తిరునాళ్ల గంధోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు.

## తూతూ మంత్రంగా ఆర్ అండ్ బి రోడ్డు ఫ్యాక్చర్లు నిర్మాణాలు

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు మండలంలోని దర్శి నుంచి వినుకొండ వెళ్ళు ఆర్ అండ్ బి తారు రోడ్డు గుంతల ఫ్రాక్చర్ వరకు ఈ మధ్యకాలంలో చేపట్టారు. అయితే స్థానిక కస్తూర్బా పాఠశాల సమీపంలో ప్రమాదకరమైన ఒక గుంత రోడ్డుపై ఏర్పడి అనేక ప్రమాదాలు కూడా జరిగిన సంఘటన లు . ఎట్టకేలకు ప్రభుత్వం వారు గుంతలు పూడ్చి ప్రమాద సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టి అందుకు తగిన నిధులు ఏర్పాటు చేసి ఫ్రాక్చర్ వర్కు ప్రారంభించారు. అయితే కస్తూర్బా పాఠశాల సమీపంలో ఉన్న ప్రమాదకరమైన ఆ గుంతను తూతూ మంత్రంగా ఫ్రాక్చర్ వర్కు నిర్వహించడం వల్ల వెంటనే గుంత తిరిగి ఏర్పడింది. ఈ గుంత వల్ల దిశక్రవారందారులు అనేక ఇబ్బందులు పడుతూ అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రోడ్డు గుంతపై నిర్మించిన ఫ్రాక్చర్ వర్కు చేసి పది రోజులు కాకముందే తిరిగి గుంత ఏర్పడడం పై ఆ శాఖ వారు రోడ్డు ప్యాక్చర్ నిర్మాణంలో ఎంత శ్రద్ధ చూపారు వర్క్ నాణ్యతను ఎలా పరిశీలించారో ఇట్టే అర్థమవుతుందని ప్రజలు పెదవిరుస్తున్నారు. ప్రమాదకరమైన రహదారి పై ఏర్పడిన గుంతలు పూడ్చేటప్పుడు ఖచ్చితంగా ఆ శాఖ వారు నాణ్యతను పరిశీలించాలి కారణం కొంచెం అలసత్వం ఇస్తే కొన్ని దుర్ఘటనలు జరిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణ పరిసరాల్లో ఇంచార్జి తహశీల్దార్ కె.వి.ప్రసాద్ అధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఇంచార్జి తహశీల్దార్ మాట్లాడుతూ 18సంవత్సరాల వయస్సు నిండిని ప్రతిఒక్కరు ఓటుహక్కు నమోదు చేయించుకోవాలన్నారు. మంచి నాయకుని ఎన్నుకునేందుకు ఓటుహక్కు




కలిగి ఉండాలని తెలిపి ఓటర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ కె.వి.ప్రసాద్,రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఏఈఆర్ఓగా శ్రావణ్ కుమార్

కురిచేడు, మేజర్‌న్యూస్: దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్‌కు ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. 16వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ యం. శ్రావణ్ కుమార్ కి ఉత్తమ అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ అవార్డు రావడం జరిగింది. అధికారులు చేతుల మీదగా ఉత్తమ ఏ ఈ ఆర్ ఓ అవార్డును శ్రావణ్ కుమార్ అందుకున్నారు. శ్రావణ్ కుమార్ ను తహసీల్దార్ కార్యాలయంతో పాటు ప్రజలు అభినందించారు.



## టిడిపి అభివృద్ధికి కృషి చేయాలి

కురిచేడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సైనికులు వల్లే పని చేయాలని కార్యకర్త కార్యకర్తల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత నాయకులదేనని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఒంగోలు పార్లమెంటు టిడిపి కమిటీ పరిచయ కార్యక్రమం సమావేశం ఆదివారం జరిగింది. ప్రధాన కార్యదర్శి కటారి నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నాగరాజు జిల్లా టిడిపి కార్యదర్శి పటాన్ సుభాన్ సుభాని ఉగ్ర నరసింహ రెడ్డిని ఘనంగా సన్మానించారు. తమపై ఎంతో నమ్మకంతో పార్టీ పదవులు ఇచ్చిన వారిన వారిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తామని నాగరాజు పటాన్ సుభాని తెలిపారు.



## విద్యార్థులకు ఓటర్స్ డే ప్రాముఖ్యతను వివరించిన హెచ్‌ఎం

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని చామంతి పూడి పాఠశాలలను విద్యార్థులకు ఓటర్స్ డే ప్రాముఖ్యత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రవి అవగాహన కల్పించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఎన్నికల్లో అవగాహన భాగంగా పోలింగ్ ఆఫీసర్ సహాయ పోలింగ్ ఆఫీసర్ ఇతర ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించినారు. కొందరు విద్యార్థులు ఎన్నికల జరుగు సమయంలో శాంతి భద్రతలను అదుపుతప్పకుండా పోలీస్ అధికారి సహాయ రక్షణ అధికారుల వేషధారణతో విధుల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు బూత్,బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ వాటిపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ఆర్ మోహన్, సుబ్బు కృష్ణ,షరీఫ్, ముక్కాల రెడ్డి పాల్గొన్నారు.




## సీనియర్ ఓటర్లకు సన్మానం

కురిచేడు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలం లోని అన్ని పోలింగ్ స్టేషన్ లలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది బేతపూడి రామలింగయ్య, కనకాల సీతారామయ్యలను సన్మానించి, పాఠశాల విద్యార్థులచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించి ఓటు వినియోగం ప్రాముఖ్యతను తెలిపి జాతీయ ఓటర్ల దినోత్సవ సంబరాలు విజయవంతం చేశారు.


ఓటమి ఎరుగని ధీరుడు.... ప్రజల మనిషి...
నమ్ముకున్న కార్యకర్తలకు కొండంత అండగా ఉండే
పర్చూరు శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
స్వాతంత్ర్య సమరయోధులకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
నియోజకవర్గ ప్రజలకు
77వ గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారు
శాసనసభ్యులు, పర్చూరు
కారుమంచి వెంకట కృష్ణారావు (కృష్ణ)
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి
డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్


అభివృద్ధి ప్రధాత, నిత్య శ్రామికుడు, పేద ప్రజల ఆశాజ్యోతి,
మా యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
కడియం శ్రీలత
ఏ.యం.సి. డైరెక్టర్
కడియం మణికంఠ
కుంకలమర్రు గ్రామం,
కారంచేడు (మం)


పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు
నిత్యశ్రామికులు, మా యంగ్ & డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
విన్నకోట సతీష్
పి.ఏ.సి.ఎస్. ఛైర్మన్, నూతలపాడు
టి.డి.పి. నాయకులు, నూతలపాడు పర్చూరు నియోజకవర్గం


పర్చూరు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు
నిత్యశ్రామికులు, మా యంగ్ & డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
వేదాంతం కిరణ్ కుమార్
బాపట్ల జిల్లా అర్చక సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి
శ్రీ ప్రయాగ మాధవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, కారంచేడు


పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి దిక్సూచి,
పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్య శ్రామికులు
నాయకులు మా యంగ్ & డైనమిక్ శాసనసభ్యులు
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
పానుగుపాటి
వెంకట సుబ్బారావు
రిటైర్డ్ హెడ్ మాస్టర్
రాయిణి
రమేష్ బాబు
టి.డి.పి. కార్యకర్త


ఓటమి ఎరుగని ధీరుడు...
ప్రజల మనిషి...
నమ్ముకున్న కార్యకర్తలకు
కొండంత అండగా ఉండే
పర్చూరు శాసనసభ్యులు
మా యంగ్ & డైనమిక్ లీడర్
శ్రీ ఏలూరి సాంబశివరావు గారికి
హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY MLA Sir
తెలుగుదేశం పార్టీ
పర్చూరు నియోజకవర్గం



ఆయనంటే ఓ నమ్మకం..
ఓ ధైర్యం..ఓ విశ్వాసం..
ప్రజలంతా ఆప్యాయంగా పిలుచుకునే సాంబన్న జన హృదయాల్లో నిలిచిన నాయకుడు. పర్చూరు రాజకీయ దిశను మలుపుతిప్పిన యోధుడు... సేవా... ప్రేమ... శాంతి... అభివృద్ధి, సంక్షేమం అనే ఆయుధాలను ప్రేమగా మలిచి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ప్రజానాయకుడు. సరికొత్త పంథాలో సంక్షేమాన్ని ప్రజలకు చేరువేస్తూ తెలుగు రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు ఆయన.. రైతన్నలకు ఆప్తుడు.. నిరంతర సేవా సంపన్నుడు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.









# పర్చూరు ప్రగతి బాటసారి

# ప్రజలు మెచ్చిన నాయకుడు

- సంక్షేమం, శాంతి, అభివృద్ధి ఆయుధాలు
- ప్రజల గుండెల్లో గూడు కట్టిన ప్రజా నాయకుడు
- ప్రేమ.. సేవ ఏలూరి బ్రాండ్
- పర్చూరు ప్రగతి బాటసారి 'సాంబన్న'
- రైతన్నలకు ఆప్తుడు, నిరంతర సేవా సంపన్నుడు
- ప్రభుత్వాన్ని ఒప్పించి బర్లీ రైతుల్లో ఆనందం నింపి
- సేవలతో ప్రతి గుండెలో చెరగని ముద్ర
- యువతకు ఆదర్శం... వెన్నుతట్టి ప్రోత్సాహం
- హ్యాట్రిక్ విజేతగా విజేతగా సరికొత్త చరిత్ర
- రాజకీయాల్లో యువతకు రోల్ మోడల్

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రతిభ, ప్రజా సేవా నిబద్ధతతో పర్చూరు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అభివృద్ధి కార్యక్రమాల్లో ముందంజ చూపుతూ దృఢ నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. పర్చూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యంగా కృషి చేస్తూ.. రోడ్లు, మానవ వనరుల అభివృద్ధి, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు స్థానికుల అభినందనలను తెచ్చాయి. సమస్యలపై వెంటనే స్పందిస్తూ, గ్రామస్తులతో నేరుగా కలిసే ఆయన శైలీ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. రైతుల సమస్యలు, మహిళా, యువత అభివృద్ధి, స్వచ్ఛతా కార్యక్రమాల్లో ఆయన సమగ్రంగా పనిచేస్తున్నారు. ప్రజల నుంచి రాబడుతున్న ఫీడ్‌బ్యాక్ ప్రకారం, "ఏలూరి సాంబశివరావు మన సమస్యలను నిజంగా గౌరవంతో, సొంతమంటూ పరిగణిస్తారు" అని వారు పేర్కొంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి పరంగా పర్చూరు ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంతో, సాంబశివరావు నాయకత్వంకే ప్రజలు ఆశాభావాలను ఉంచుతున్నారు. నియోజకవర్గం యువతకు ఆదర్శం, రైతులకు రక్షణదాత, పేదలకు ఆరోగ్య భరోసా, ఇలాంటి అనేక రకాల సేవలతో ప్రజల గుండెల్లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెరగని ముద్ర వేశారు.

### పేదలకు ఆరోగ్య సంజీవని - సీఎం సహాయనిధి

పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి వ్యవస్థ ద్వారా చికిత్స పొందిన పేదలకు ఆర్థిక సహాయం అందించబడుతోంది. గతంలో వైద్యఖర్చుల కోసం పేదలకు సహాయం అందక ఇబ్బందులు ఎదురవుతుంటే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసారు. పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 1490 మందికి రూ.12.52 కోట్ల ఆర్థిక సహాయం అందించబడింది. అత్యవసర పరిస్థితుల్లో ద్వారా ఆసుపత్రులకు ముందస్తుగా చెక్కులు అందించడం ద్వారా ప్రాణాలను రక్షించడం సాధ్యమవుతోంది.

### గ్రామాలకు కొత్త రూపం - సీసీ రోడ్లు, డ్రైనేజీలు

గత ప్రభుత్వంలో గ్రామాల్లో మట్టి కూడా వేయని పరిస్థితి ఏర్పడినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో 111 కిలోమీటర్ల సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలతో 591 పనులు పూర్తి చేసింది. దీనికి రూ.72.25 కోట్ల వ్యయం జరిగింది.వైసీపీ పాలనలో నాశనం అయిన ఆర్‌అండ్ బీ రోడ్లకు మోక్షం లభించిందంటూ, రూ.29.25 కోట్లతో 40 చోట్ల కొత్త రహదారులు నిర్మించబడ్డాయి. నియోజకవర్గంలోని 48 చోట్ల దెబ్బతిన్న తారు రోడ్ల అభివృద్ధి కోసం రూ.36.92 కోట్లతో పనులు చేపట్టబడ్డాయి. పెద్ద గంజాం నుంచి కొత్త గొల్లపాలెం వరకు పూర్తిగా దెబ్బతిన్న రహదారి కొత్త రూపంలో నూతన నిర్మాణానికి రూ.3.15 కోట్లను మంజూరు చేశారు.

### జల్ జీవన్ మిషన్ - ప్రతి ఇంటికి తాగునీరు

నిరంతర తాగునీటి సమస్యను పరిష్కరించడానికి రూపాయల 41.56 కోట్లు వ్యయంతో 171 చోట్ల ఇంటింటికీ కుళాయిల ద్వారా సరఫరా, పాత పైపుల మార్పిడి, ఫిల్టర్ బెడ్స్ ఆధునీకరణ తదితర పనులు పూర్తి అయ్యాయి.

### రైతుల కోసం ప్రత్యేక చర్యలు

కొమ్మమూరు, నాగార్జునసాగర్ కాలువలు: 69 పనులు, రూ.3.12 కోట్లు. వరద కాలువల ఆధునీకరణ: 78 చోట్ల, రూ.1.42 కోట్లు. నల్లబర్లీ పొగాకు కొనుగోలు: మార్క్‌ఫెడ్ ద్వారా రూ.149 కోట్ల చెల్లింపులు రైతుల ఖాతాలకు. పశు సంపద రక్షణ: 481 గోకుల షెడ్స్, రూ.7.22 కోట్లు. మినీ ట్రాక్టర్లు, కలుపు యంత్రాలు, డ్రోన్లు: ఆధునిక వ్యవసాయం కోసం. ఫామ్ ఆయిల్ పంట: 250 హెక్టార్లకు అనుమతులు, ప్రతి హెక్టార్‌కు రూ.20,000 విలువైన మొక్కలు, నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5,250 మైన్టెనెన్స్ సాయం. మహిళల అభ్యున్నతి, యువత, విద్య 6890 మహిళా గ్రూపులకు రూ.514 కోట్ల రుణాలు అందజేశారు.



### పాఠశాలలు, హాస్టల్‌లు, అంగన్వాడీ కేంద్రాలు, విలేజ్ హెల్త్ సెంటర్లు

మొత్తం రూ.31.53 కోట్లతో అభివృద్ధి. విద్యార్థులకు సైకిళ్లు, యువతకు జిమ్, ఇండోర్, అవుట్‌డోర్ జిమ్‌లు. సీఎం సహాయ నిధి, మార్టూరు లో అన్న క్యాంటీన్ ఏర్పాటు. సమగ్ర అభివృద్ధి, నీటి పునరుద్ధరణ, విద్యుత్, దేవాలయాలు.. గుంటూరు ఛానల్ పొడిగింపు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పునరుద్ధరణకు రూ.104.58 కోట్లు. గ్రామాల్లో 24 ఎలక్ట్రికల్ పనులు, రూ.3.75 కోట్లు. 17 ప్రధాన దేవాలయాల అభివృద్ధికి రూ.13.5 కోట్లు వెచ్చించారు.

### నిరంతర సేవ క్యాంప్ కార్యాలయం

ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పర్యవేక్షణలో పలు విభాగాలు ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి సొంత నిధులు రూ.50 లక్షలతో క్యాంపు కార్యాలయంలో జిమ్ ఏర్పాటు చేశారు. యువత ఆరోగ్యం, శారీరక దారుణ్యానికి తనవంతుగా కృషి చేశారు. ప్రత్యేక ట్రైనర్ తో జిమ్ శిక్షణ అందిస్తున్నారు. ప్రతినిత్యం క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రజలకు భోజన క్యాంటీన్ ఏర్పాటు చేశారు. క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి అన్ని విభాగాలలో శరవేగంగా పనులు జరిగేలా నిత్యం పర్యవేక్షిస్తున్నారు.








## మా ఊరు-మా యువత సేవా ట్రస్ట్ బాధిత టిడిపి కుటుంబానికి చేయూత



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక అంబేద్కర్ నగర్ నాలుగవ లైన్‌లో తుళ్ళి బిల్లి మధు అనే టిడిపి కార్యకర్త క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారు. ఈ సందర్భంగా మా ఊరు. మా యువత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండర్స్ రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు ఆరికట్ల సుమతి, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావులు పదివేల రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు. అదే విధంగా స్థానిక అంబేద్కర్ నగర్లో టిడిపి సీనియర్ నాయకులు అల్లడి వెంకట నర్సు అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో ట్రస్ట్ ఫౌండర్స్ ఈ సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని, ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు యన్.మాధవిలత, సంతనూతలపాడు యూనిట్ ఇన్చార్జి మార్పుడి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను మాస్టర్‌కు మేరా భారత్ అవార్డు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న దోర్నాలజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు తాను విద్యారంగంలో సొంత నిధులు ఖర్చుచేసి విద్యార్థులకు తోడ్పాటు అందిస్తున్నందుకు గాను గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న ప్రముఖులకు ప్రకటించిన ప్రతిష్ఠాత్మక మేరాభారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డును ప్రముఖులు హైదరాబాద్ సివిల్ కోర్టు సూపరెండెంట్ డాక్టర్ పివి అంజనీకుమారి, గుడివాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంజవరపు రవణమ్మ చేతుల మీదుగా మార్కాపురంలోని ప్రెస్‌క్లబ్‌లో మేరా భారత్ అవార్డు మాస్టర్ శ్రీనివాసులు కిఅందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల అధినేతలు పాల్గొన్నారు.

## ప్రతి పౌరునికి ఓటే ప్రధాన ఆయుధం




కొండెపి, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరునికి ఓటే ప్రధాన ఆయుధమని కొండెపి తాసిల్దార్ శీలం శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ సూచించిన విధంగా ఆదివారం కొండెపిలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని తాసిల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయం నుండి గ్రామంలోని ప్రధాన వీధులలో ఓటు విలువ గురించి వివరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో, ప్రజలే పాలకులని అందుకు ప్రధాన ఆయుధం ఓటు హక్కు అని అన్నారు.అంతటి విలువైన ఓటు విలువ గురించి ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రామాంజనేయులు ఎంఈఓ 2 పి రామారావు ఎన్నికల డిటి బ్రహ్మయ్య పలువురు అధికారులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఓటర్ల మ్యాపింగ్ లో నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన ఐదుగురు బిఎల్‌ఓ లను ఘనంగా సన్మానించారు. సీనియర్ సిటిజెన్లుగా ఉన్న పలువురు పెద్దలను ఘనంగా సత్కరించారు.

## రథసప్తమి వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని శివాలయాలు రథ సప్తమి సందర్భంగా భక్తులతో కిక్కిరిశాయి. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ నగరం లోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దామచర్లకు సాదర స్వాగతం పలికారు.





## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకం: ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందితో 'ఓటర్స్ డే' ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత్‌లో జనవరి 25వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందని ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామని, దేశంలో 1950 జనవరి 25న ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా నేషనల్ ఓటర్స్ డేను నిర్వహిస్తున్నమన్నారు.



ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశమని, 18ఏళ్లు నిండిన యువతీ, యువకులను నూతన ఓటరుగా నమోదు చేయుట ద్వారా వారిని ప్రజాస్వామ్యంలో భాగస్వాములను చేయటమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఓటు ఎంతో పవిత్రమైనదన్నారు. ఓటు హక్కు ద్వారా ఎంతో మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోగలుగుతున్నామన్నారు. ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు శ్రీకాంత్ బాబు, నాగరాజు, శ్రీనివాసరావు, విజయకృష్ణ, ఆర్ఐలు సీతారామిరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైజ్‌లో సామూహిక సూర్య నమస్కారాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రథసప్తమి సందర్భంగా 25జనవరి 2026 ఆదివారం ఉదయం 7గం.ల నుండి 9 గం.ల వరకు పతంజలి యోగా పీఠ్ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యోగాచార్యులు శ్రీ గంధవల్ల బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో రైజ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణం నందు సుమారుగా 2000 మందికి పైగా విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కారాలు విజయవంతంగా జరిగినవి. సహ యోగ శిక్షకులుగా సుబ్బయ్య, హరిక్రిష్ణ ఇంద్రజ్యోతి రధరమని స్వర్ణలత బాలాజీ బోయపతి రవి కిలారి రవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం సకల జీవరాశికి ప్రత్యక్ష దైవం అయినా సూర్య భగవానిని పట్ల గౌరవం, ప్రకృతి పరిరక్షణ ద్వారా పూర్వీకులు అందించిన సంస్కృతి,




సంప్రదాయంతో కూడిన క్రమశిక్షణ, ఆరోగ్య కరమైన జీవన విధానం ప్రోత్సాహించడం అసోసియేట్ పార్టనర్స్ నేచర్ సేవా ఫౌండేషన్ ఈ కార్యక్రమం విజయవంతం చేయడలో సహ



కరించిన కళాశాల సిబ్బంది, యోగా సాధకులు, శిక్షకులు, సభ్యులు, వాలంటీర్స్, మీడియా మిత్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

## ప్రజల భద్రతకు భంగం కల్గిస్తే ఊరుకోం: ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల ప్రజల భద్రతకు భంగం కలగకుండా, పరిసరాల పరిశుభ్రతను కాపాడే దుకు, నేరాలు నియంత్రణ కొరకు ప్రకాశం జిల్లావ్యాప్తంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రక్రియను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటొంది. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, అకతాయిల అల్లర్లు, చిన్న చిన్న ఘర్షణలు, మహిళలు, వృద్ధులకు కలిగే ఇబ్బందులను నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. బహిరంగ మద్యం సేవించేందుకు స్థావరాలుగా మారిన ప్రదేశాలను గుర్తించి, వాటిని శుభ్రం చేసే కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు స్వయంగా చేపడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో మద్యం సేవించే వ్యక్తులను ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేసి, గ్రామాలు మరియు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను వారికి గుర్తు చేస్తున్నారు. ఈ సంవత్సరం జనవరి నెల నుండి ఇప్పటివరకు ప్రకాశం జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన 231 ప్రదేశాలను గుర్తించగా, వాటిలో 193 ప్రదేశాలను ఇప్పటికే శుభ్రం చేయడం జరిగింది. అదే విధంగా మార్కాపురం జిల్లాలో మొత్తం 313 ప్రదేశాలను గుర్తించగా, వాటిలో 304 ప్రదేశాలను శుభ్రం



చేశారు. మిగిలిన ప్రదేశాలను కూడా శుభ్రపరిచే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే ఏ చర్యనైనా సహించబోమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని గమనించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్?కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు. అదేవిధంగా, స్మార్ట్ ఫోన్ ద్వారా వీడియో రికార్డు చేసి పోలీస్ శాఖ వాట్సాప్ నెంబర్ 9121102266కు పంపవచ్చని లేదా 112కు డయల్ చేయవచ్చని సూచించారు. ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

## 28న శ్రీహర్షిణిలో ప్రాంగణ ఎంపికలు: ఛైర్మన్ గోరంట్ల రవికుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో ఈనెల 28వ తేదీ బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు శ్రీహర్షిణి విద్యాసంస్థల చెర్మన్ గోరంట్ల రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పలు ప్రముఖ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ఎంపికల్లో ఇంటర్ పూర్తయిన విద్యార్థులు,డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు, డిగ్రీ పూర్తయిన విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్‌కు తప్పనిసరిగా హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వెంటనే ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు 2.8 లక్షల నుండి 3.5 లక్షల వరకు ఏడాది పొందడం జరుగుతుంది.



- జిల్లాలో 17 రోజులు 220 కి.మీ మేర సాగిన పాదయాత్ర
- ప్రజల హృదయాలకు నేరుగా చేరిన లోకేష్ పాదయాత్ర
- లోకేష్ పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహం
- యువత ఆశలకు అజెండాగా మారిన ప్రస్థానం
- ప్రజాచైతన్యానికి ప్రతిరూపంగా నిలిచిన లోకేష్ పాదయాత్ర
- లోకేష్ చారిత్రాత్మక పాదయాత్రకు మూడేళ్లు పూర్తి



ప్రతి అడుగు ప్రజల కోసం.. ప్రతి మాట సమస్యల పరిష్కారం కోసం... యువత సమస్యలను తెలుసుకోవడం.. వాటికి పరిష్కారం చూపడం. ప్రజల మధ్య లోకేశ్ అడుగులు చరిత్ర సృష్టించాయి.. యువనేత రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ప్రకాశం జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 17 రోజుల పాటు 220 కిలోమీటర్ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను నేరుగా వింటూ.. యువత సమస్యలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంబంధ సమస్యలు ప్రధానంగా చర్చిస్తూ.. పాదయాత్ర ప్రజల మధ్య లోకేష్ అడుగులు చరిత్ర సృష్టించింది.

# ప్రజల ఆశలకు ప్రతిబింబం యువగళం











**సూర్యప్రతినిధి, ఒంగోలు**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత, మంత్రి నారా లోకేష్ చేపట్టిన "యువగళం పాదయాత్ర" మూడేళ్ల పరిపూర్ణతకు చేరింది. ఈ యాత్ర రాష్ట్రంలోని కోట్లాది యువత ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినడానికి, పరిస్కరించడానికి ప్రధాన వేదికగా నిలిచింది. యువగళం పాదయాత్రలో భాగంగా ప్రతీ నగర, గ్రామ ప్రాంతాన్ని చేరి, యువత సమస్యలు, అభ్యర్థనలు, అవకాశాలపై నేరుగా చర్చలు జరిపారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, ఆరోగ్యం, క్రీడల రంగాల్లో యువత ఆకాంక్షలను గుర్తించి వాటికి తక్షణ చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపట్టారు. మూడేళ్ల యాత్ర ద్వారా ప్రజలలో చైతన్యం, భాగస్వామ్య భావన పెరిగింది.

2023 జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత ప్రారంభమైన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3,132 కి.మీ మేర కొనసాగింది. అందులో భాగంగా ప్రకాశం జిల్లాలో నారా లోకేష్ 2023 జూలై–ఆగస్టు నెలల్లో ప్రకాశం జిల్లాలో 'యువగళం' పాదయాత్ర నిర్వహించి, కొండేపి, సంతనూతలపాడు, ఒంగోలు,మార్కాపురం, కనిగిరి, అద్దంకి నియోజకవర్గాల్లో పర్యటించారు. 17 రోజుల పాటు, 220 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వలస కార్మికులు, రైతులు, యువతతో ముఖాముఖి సమావేశమవుతూ సాగిన ఈ యాత్ర జిల్లాలో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. కనిగిరి నియోజకవర్గం పెద్దఅలవలపాడు వద్ద వలస కార్మికులతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ పాదయాత్ర నెల్లూరు జిల్లా నుండి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించింది. జూలై 18న కొండేపి నియోజకవర్గంలో లోకేష్‌కు భారీ స్పందన లభించింది. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు నియోజకవర్గం త్రోవగుంట వద్ద లోకేష్ తన పాదయాత్రలో 2,200 కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసి, అక్కడ ఒక శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో కనిగిరి, మార్కాపురం, పొదిలి, దర్శి మరియు అద్దంకి వంటి నియోజకవర్గాల గుండా ఈ యాత్ర సాగింది. జూలై 22న పొదిలి వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఇక్కడ జరిగిన సభలో టీడీపీ అధికారంలోకి వస్తే అద్దంకిని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు అద్దంకి ని ప్రకాశం జిల్లాలో కలిపారు. జూలై 31న దర్శి నియోజకవర్గంలోని కెలంపల్లి వద్ద ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పాదయాత్ర ముగిసింది. అనంతరం ఆగస్టు 1న లోకేష్ గుంటూరు జిల్లాలోకి ప్రవేశించారు.

మంత్రి నారా లోకేష్ స్వయంగా ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి చేపట్టిన పాదయాత్ర ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. పాదయాత్రలో ఆయన ప్రతి గ్రామాన్ని సందర్శించి, ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు, అభ్యర్థనలు, అభిప్రాయాలు వినిపించారు.  యువత, రైతులు, వ్యాపారవేత్తలు, మహిళలు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజలతో నేరుగా కమ్యూనికేషన్ ద్వారా లోకేష్, రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవగాహన పెంచుతున్నారు. ప్రజలు ఆయనతో వ్యక్తిగతంగా సమస్యలను పంచుకోవడం, ఆ సమస్యలకు సాధ్యమైన పరిష్కారాలు చర్చించడం, ప్రభుత్వ విధానాలపై ప్రత్యక్ష ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం పాజిటివ్ రీతిలో చోటు చేసుకుంది. ఈ పాదయాత్ర ద్వారా లోకేష్ ప్రజలతో నేరుగా సంబంధాన్ని బలపరిచే ప్రయత్నం మాత్రమే కాకుండా, సమాజానికి నచ్చే, అవసరాలను అర్థం చేసుకునే విధంగా పాలనను ముందుకు తీసుకెళ్లడానికి ఒక వేదికగా నిలిచింది.



## హామీల అమలు దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు

సుదీర్ఘ యువగళం పాదయాత్రలో ప్రజల మధ్యకు వెళ్లి అన్నివర్గాల ఆకాంక్షలను నేరుగా తెలుసుకున్న యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీల అమలుదిశగా ప్రజాప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మాటలకే పరిమితం కాదన్న విషయాన్ని చేతల్లో చూపిస్తూ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తొలిరోజునే మెగా డీఎస్సీ ఫైలు పై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేయడం దీనికి స్పష్టమైన ఉదాహరణగా మారింది. మెగా డీఎస్సీకి సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసి, కేవలం 150 రోజుల వ్యవధిలోనే నియా మక ప్రక్రియను పూర్తిచేసి 15,941 మందికి టీచర్ ఉద్యోగ నియామక పత్రాలు అందించడం ప్రభుత్వ వేగానికి నిదర్శనంగా నిలిచింది. యువగళం పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆ హామీ అమలుకు ఇప్పటికే బలమైన పునాది పడింది. ఇప్పటి వరకు 16 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో రూ.23.5 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి అవగాహన ఒప్పందాలు కుదిరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్స్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ వంటి దేశ, విదేశీ దిగ్గజ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం విశేషంగా మారింది. ఈ పెట్టుబ డులు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలకు కొత్త దిశ చూపనున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇక యువగళం పాదయాత్రలో ఇచ్చిన మిగిలిన హామీల అమలుకూ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను నారా లోకేష్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. హామీల పురోగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోందన్న సందేశాన్ని ఈ చర్యలు స్పష్టంగా ఇస్తున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



# కారుణ్య నియామకాలు ప్రశ్నార్ధకమేనా: ఎస్టీయు

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రోపాధ్యాయ సంఘం (STU) బాపట్ల జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ 2019వ సంవత్సర కరోనా సమయంలో 980 మంది ఉపాధ్యాయులు మరణించినారు. కానీ ఇప్పటివరకు కారుణ్య నియామకాలు చేపట్టలేదు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఈ ప్రభుత్వం కూడా వాటిపై దృష్టి పెట్టలేదు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆ కుటుంబాలు చాలా దీనావస్థలో ఉన్నాయని, పిల్లలను



చదువులు మానిపించి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న ఆ కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆరు సంవత్సరాలు దాటిన ఉద్యోగం రాక, ఆదాయం లేక ఆ కుటుంబాలు ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వానికి అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని, వెంటనే ఏ డిపార్ట్మెంట్లో ఖాళీ ఉంటే ఆ డిపార్ట్మెంట్లో కామన్ పూల్ పద్ధతి ద్వారా వన్ టైం సెటిల్మెంట్ తో (OTS) ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం బాపట్ల జిల్లా శాఖ అసోసియేట్ ప్రెసిడెంట్ గవిని శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు బి నాగరాజు, AV నారాయణ , శివాంజనేయులు,రత్నరాజు, బుజ్జిబాబు, గుడేరం కయ్య, శ్రీనివాసరావు, శివయ్య పాల్గొన్నారు.



## సీనియర్ ఓటర్లకు సన్మానం

కొరిశపాడు, మేజర్‌న్యూస్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సత్కరించడం సంప్రదాయం. అందులో భాగంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, మాజీ సైనికోద్యోగి యర్రగుంట్ల ఖగరాజం, సీనియర్ సిటిజన్ చెన్నా వెంకటేశ్వర్లును సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అం దించారు. అద్దంకి పట్టణంలో ప్రదర్శన, ప్రభుత్వ జూని యర్ కళాశాల వద్ద మానవహారం, ప్రతిజ్ఞ జరిపించారు. సీఐ ఏ.సుబ్బరాజు, విద్యార్థులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఆర్‌డివో బహుమతులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య దేశంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని చీరాల ఆర్‌డీఓ టి. చంద్ర శేఖర్ నాయుడు అన్నారు. 16వ జాతీయ ఓటర్స్ డే సందర్భంగా 'మై ఇండియా మై ఓట్' కాన్సెప్ట్‌తో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ఆయన ఆదివారం బహుమతులు అందజేశారు. ఆర్‌డీఓ సూచనల మేరకు శనివారం వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత, ఓటింగ్ విలువపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు వేటపాలెం ఎంఈఓలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8, 9 తరగతుల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వేటపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షేక్ మొహసీన ప్రథమ స్థానం, బండ్ల సిరివల్లి తృతీయ స్థానం సాధించగా, బీసీ వెల్ఫేర్ హైస్కూల్ విద్యార్థి జె. భాను రామచరణ్ ద్వితీయ స్థానం పొందారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ గీతారాణి, యు. వేణుగోపాలరావు, పి. శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, నహీదా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా యద్దనపూడిలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం

యద్దనపూడి, మేజర్‌న్యూస్: తాసిల్దార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ స్థాపించిన సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25 తారీఖున జరుపుకుంటున్నారు. దీంట్లో భాగంగా యద్దనపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు ఎస్సే రైటింగ్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి తాసిల్దార్ రవికుమార్, డిటి కృష్ణ ప్రసాద్, హెచ్ఎం దేవేంద్ర ప్రసాద్, టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల కోసం రౌండ్ టేబుల్ సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: గిరిజనుల హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి గిరిజన సంఘాల నేతలు హెచ్చరిక. ఆదివారం బాపట్లలో చీ+రా ఆవరణలో గిరిజన ప్రజా సమాఖ్య విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గిరిజన సమాఖ్య జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. సందర్భంగా పలు గిరిజన సంఘాల ముఖ్య నాయకులతో మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. మైదాన ప్రాంతాలలో కదిరి కావలి మాచర్ల జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్ట సభల్లో ప్రాతినిధ్య వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతానికి మాత్రమే గిరిజన రిజర్వేషన్ పరిమితమ య్యాయి అలా చేయడం వల్ల గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకుల ంతా సంఘీభావం తెలిపారు. ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మోహన్ కుమార్ ధర్మ మేకల ప్రసాద్ శంకర్ యాకసిరి నరసింహారావు మొగలి మధు బాబు ప్రేమ్ చందర్ సురేష్ హనుమంత్ నాయక్ సింగరకొండ రాజారావు తదితరులు పాల్గొన్నారు.



## కస్తూరిబా పాఠశాలకు మైక్ వితరణ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు మైక్‌ను దాతలు బహుకరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డా చిన్న వెంకటసుబ్బారెడ్డి బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుశీల, వెలిగండ్ల ఎంపీటీసీ చిలుకల వెంకటేశ్వర్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు విజయభాస్కర్ రెడ్డి, సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం: తహసీల్దార్




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిట్టలవానిపాలెం తహశీల్దార్ వెంకటేశ్వరావు మాట్లాడు తూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి పౌరుడికి తమ నాయకులను ఎన్నుకొని దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం ఇదే ఇస్తుందని అన్నారు.ఓటు హక్కు ఒక నిరంతరమైన ప్రక్రియగా పేర్కొన్న ఇది సామాజిక మార్పుకు, బాధ్యతాయుతమైన పరిపాలనకు బాటలు వేస్తుందని తెలిపారు. ఓటు వేయడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు మాత్రమే కాకుండా రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. యువత ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకొని, ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీ ద్వారా ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దారు ఏవియస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, ఓటు యొక్క ప్రాధన్యతను తెలియజేసే విధంగా నినాదాలు చేశారు. ఇంకొల్లు, ఇడుపులపాడు, దుద్దుకూరు, గంగవరం, పూసపాడు, నాగండ్ల, గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు "నా భారతదేశం – నా ఓటు " అనే అంశంపై వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు అవార్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. సూపర్ సీనియర్ సిటిజన్లను శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో గ్రామంలోని ఓటర్లు, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, ఎలక్షన్ ఆపరేటర్ సుధీర్, ఇంకొల్లు, కొణికి బూత్ లెవల్ అధికారులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చిన్నగంజాంలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో చిన్నగంజాం మండల తహసీల్దార్ ఆఫీస్ నుండి చిన్నగంజాం మెయిన్ సెంటర్ వరకు కేజీవిబి విద్యార్థులు మరియు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు యొక్క ప్రాధాన్యతను తెలియజేసే విధంగా నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. ఓటుకు నోటు సమాజానికి చేటు అని, బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనదని, ఓటు లేని మనిషి రక్షణ లేని మనిషి అనే నినాదాలతో ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేజీవీబీ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ తహసిల్దార్ ప్రభాకర్, డిప్యూటీ తహశీల్దార్ కసుకుర్తి సుజాతచేతుల మీదగా అందించారు. అనంతరం 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దేవరకొండ నాగజ్యోతి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, కంప్యూటర్ ఆపరేటర్ యడ్ల విజయ్ కుమాం, వీఆర్ఏలు పాల్గొన్నారు.



## ఎర్రాకుల మృతి నివాళులర్పించిన కోన

బాపట్ల, మేజర్‌న్యూస్: వైసీపీ సీనియర్ నాయకులు యర్రాకుల సుబ్బారావు మరణశీ వైయస్సార్సీపి పార్టీకి తీరని లోటు అని బాపట్ల వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. ఆదివారం బాపట్ల మండల పరిధిలోని జమ్మలపాలెంలోని సుబ్బారావు నివాసం వద్ద ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి వైసీపీ నాయకులు.



## చైతన్య బధిరుల పాఠశాలకు సరుకులు పంపిణీ

కొరిశపాడు, మేజర్‌న్యూస్: చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాలలో శ్రీ గాడేపల్లి దివాకర్ దత్తు సౌజన్యంతో 7000 రూపాయల నిత్యావసర సరుకులు ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు చప్పిడి వీరయ్య, మహాలక్ష్మి రెడ్డి, లేవీ ప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర్ దత్తు, పువ్వాడ రామకోటేశ్వరరావు, పాఠశాల నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం, కాకర్ల వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సురేంద్ర మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం: కదిరి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైనట్లు మాజీఎమ్మెల్యే,విశాఖ పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరిబా బురావు అన్నారు. ఆదివారం శీలంవారి పల్లె క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలకు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని అదేవిధంగా ఇటీవల దావోస్ పర్యటనలో పెట్టుబడులు ఆకర్షించడంలో విఫలం చెందినట్లు అన్నారు.ఈసందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు రెండు సంవత్సరాలు అవుతున్నా రేషన్ కార్డులు, పింఛన్లు,పక్కాగృహాలు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు వైసీపీ ప్రభుత్వంలో పేదవిద్యార్థులకు వైద్యవిద్యను అందించాలని మెడికల్ కాలేజీలు స్థాపించి తరగతులు ప్రారంభిస్తే పిపిపి విధానంలో ప్రైవేటుపరం చేసి పేదవిద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేయడం మంచిదికాదని రాష్ట్ర అభివృద్ధి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కదిరిబాబురావు అన్నారు. ఈసమావేశంలో కదిరిబాబురావు, మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, పిసిపల్లె,సిఎస్ పురం సొసైటీ మాజీ చైర్మన్లు పోలుజయరామిరెడ్డి, పెరుగుసుబ్బ రామయ్య, చెన్నపునాయునిపల్లె సర్పంచ్ వై.పి.సుబ్బ య్య, నాయకులు షేక్ బుజ్జి(సర్పంచ్), కదిరిరమణ య్య,నరాల కొండారెడ్డి, వి.నాగిరెడ్డి,ముప్పూరి శ్రీనివాసులు, గోను చంద్రశేఖర్ రెడ్డి, యం.ఓబు లురెడ్డి, మూలేమాల్యాద్రి, యల్.నరసింహారెడ్డి, మునగల నారాయణరెడ్డి, యం.కాశిరెడ్డి, బి.జాన్ బాబు, మేక భాస్కర్, అభిమానులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, పార్టీ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 77వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశం ప్రతి పౌరుడి హక్కులను గౌరవించే గణతంత్ర రాజ్యాంగంతో ఏర్పడిందన్నారు. పరాయి పాలకుల చేత ఎన్నో ఆటుపోటులు అనుభవిస్తూ యావత్ భారతదేశ ప్రజలు బానిస దాస్య శృంఖలాల కింద నలుగుతున్న తరుణంలో ఎన్నో మహనీయులు అమరవీరుల త్యాగ ఫలితంగా స్వాతంత్రాన్ని సంపాదించుకున్నాం అన్నారు. దాంతో భారత్ గణతంత్ర దేశంగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది అన్నారు.భారతదేశం యొక్క ఔన్నత్యం నాగరికతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిందన్నారు. ఈ గణతంత్రాన్ని భారతదేశ ప్రజలందరూ గర్వంగా ఉల్లాసంగా, పండుగలా జరుపుకోవాలి అని దారపనేని చంద్రశేఖర్ తెలిపారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కొప్పుల నరసింహులు బిజెపి పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నెమలిగుండ్ల రంగా నాయక స్వామి ధర్మ కర్త గిద్దలూరు ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. మన దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో మన ఓటు కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా, ప్రతి ఒక్కరూ ఓటు వేయడానికి ముందుకు రావాలని, మన దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని మార్కాపురం జిల్లా భారతీయ జనతా పార్టీ గిద్దలూరు కొప్పుల నరసింహులు కోరారు.




## ఓటు హక్కుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఓటు హక్కు పొందేందుకు 18,19 సంవత్సరాల నిండిన యువతీ యువకులు నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ సుశీల తెలియజేశారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వేమూరులో ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని,అదేవిధంగా కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటును సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కుల విషయాలు అవగాహన కల్పించారు అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహ సిల్దార్ జేమ్స్ పాల్,సీనియర్ అసిస్టెంట్ శ్రీజ,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,వీఆర్వోలు తదితరులు ఉన్నారు.



## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలు

కొరిశపాడు, మేజర్‌న్యూస్: 16వ జాతీయ ఓటరు దినోత్సవం అద్దంకిలో ఆదివారం నిర్వహించారు. తహసీల్దార్ జీ. శ్రీచరణ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఈ.ఆర్.వో మాట్లాడుతూ యువ ఓటర్లను ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం చేయాలనేది ఎన్నికల సంఘం ఉద్దేశ్యం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం నిలుస్తుందన్నారు. రానున్న రోజుల్లో 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటుహక్కు పొందాలని, ఎలాంటి ఎన్నికలు వచ్చినా ఓటర్లంతా ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎం.ఈ. వో-2 కే.వీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుంచి పార్లమెం టు వరకు ఓటు కీలకం అన్నారు. నూరుశాతం పోలింగ్ జరిగిన రోజే ప్రజాస్వామ్యం నిలుస్తుందని పురపాలక కమిషనర్ డి. రవీంద్ర తెలిపారు.

## రేగులచెలక రెవెన్యూ వెబ్ ల్యాండ్ పునరుద్ధరణ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రేగులచెలక రెవెన్యూ వెబ్ ల్యాండ్ పునరుద్ధరణకు కృషిచేసి ఉన్నతాధి కారులు ఆదేశాలు జారీచేయడంలో తీవ్రకృషిచేసిన ఎమ్మెల్యే ఉగ్రనరసిం హారెడ్డికి రేగులచెలక సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, గ్రామరై తులు ఆదివారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఎమ్మెల్యేను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతవైసిపి ప్రభుత్వంలో రేగులచెలక రెవెన్యూ పరిధిలో అప్పటి పాలకులు భూఆక్రమణలకు తెరదీసి రెవెన్యూ అధికారులు సహకారంతో రికార్డులు తారుమారు చేసి రైతులకు ఇబ్బందులు కలిగిం చేలా ఉన్నతాధికారులు రేగులచెలక రెవెన్యూ వెబ్ ల్యాండ్ మొత్తాన్ని నిషేదించి సుమారు నాలుగు సంవత్సరాలుగా రైతులు అన్నివిధాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామపం చాయితీ సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణ య్య అధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రన రసింహారెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే కృషిచేసి ఉన్నతాధికారులతో మాట్లాడి రేగులచె లక వెబ్ ల్యాండ్ పునరుద్ధరణ చేయించడంపై సర్పంచ్ బత్తుల, రైతులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి రేగుల చెలక రెవెన్యూ పంచాయతీ తరపున కృతజ్ఞత అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల, మండల టిడిపి నాయకులు యన్.సి. మాలకొండయ్య, చావా సుబ్బయ్య, పోకల మాల్యాద్రి, రేగులచెలక రైతులు పాల్గొన్నారు.



## ఉరుసు ఉత్సవంలో ఎమ్మెల్యే

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం నాగరాజుపాలెంలో బాజి షేక్ బాబా 43 వ ఉరుసు మహోత్సవాలు ఆదివారం నిర్వహించారు.శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఊరుసు ఉత్సవాలు పాల్గొని ప్రార్థనలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నామన శివన్నారాయన, విన్నకోట సురేష్, టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, ప్రధాన కార్యదర్శి షేక్ బాజి ,ఎం.బుల్లియ్య ,గ్రామ పార్టీ అధ్యక్షులు మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యుడు ఆరోగ్యప్రదాయిని



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: సూర్య భగవానుడు (ఆదిత్యుడు) ఆరోగ్య ప్రదాత యనిజిల్లా ధర్మ ప్రచారక్ జె హేమశంక రరావు అన్నారు.పవిత్ర రథసప్తమిని పురస్కరి ంచుకుని తిరుమల.. తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రథసప్తమి వేడుకలు మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూలు నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంకరావు మాట్లాడుతూ ఆది వారం సప్తమి,రథసప్తమి రావడం విశేషమైన రోజు అన్నారు.ఈరోజు సూర్యుని దర్శించి పూజించటం వలన ఆరోగ్యం లభిస్తుందని, సూర్యుడు సప్తరథాలపై వచ్చి మానవులందరికీ చీకటిని తొలగించి ఆరోగ్యా న్ని,ఆయుష్షు ను,ఐశ్వర్యాన్ని అందజేస్తున్నారని తెలియజే శారు. విద్యార్థినీ,విద్యార్థులచే సూర్య నమస్కారాలు,ఆసనాలు వేయించి వాటి యొక్క విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరస్పాండెంట్ యం పి వెంకట్రావు,జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు, యోగా మాస్టర్ తూము శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆయుర్వేద హాస్పటల్‌కు శంకుస్థాపన

పిట్టలవానిపాలెంమేజర్ న్యూస్: మండలం లోని చందోలు గ్రామంలో ఆయుర్వేద హాస్పిటల్ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో సిబ్బందితో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజాం,జనసేన నాయకులు విన్నకోట సురేష్, జనసేన మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్(దాదా) కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగో లులో మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడమే ఈ దర్బార్ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి మొత్తం 30 అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా రావడంతో, వెంటనే రెవెన్యూ అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు.ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇవ్వగా, ఎక్కువశాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేశారు. ప్రజా సమస్యలను సాంకేతిక, ఆర్థికపరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలనియు,ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ప్రతి ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలి తాసిల్దార్ వాసు 17వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల అధికారి తాసిల్దార్ స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణములో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల తాసిల్దార్ వాసు ఓటర్లు అందరూ తమ ఓటు హక్కుని తమ జన్మ హక్కుగా భావించి సదరు ఓటుని ఎన్నికల సమయంలో వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాధాన్యత గురించి వివరించారు. యువతను ఉద్దేశించి ఓటు హక్కు విలువలను, ప్రాధాన్యతను గురించి తెలియజేశారు.

## 28వ రోజుకు చేరిన చద్ది

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వర స్వామి శివాలయంలో దాతల సహకారంతో శివ స్వాములకు అందిస్తున్న చద్ది కార్యక్రమం 28 వ రోజుకు చేరుకొంది.ఈ సందర్భంగా అర్చకస్వామి వాసుదేవ శాస్త్రి ఆధ్వర్యంలో కొమ్మనగిరి ఆంజనేయులు శ్రీలక్ష్మి దంపతులు అభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు చద్ది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం స్వామి, శివ స్వాములు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన మంత్రి అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అనారోగ్య కారణాలతో బాధపడుతున్న లబ్ధిదారులకు ఆదివారం స్థానిక కార్యాలయంలో 68 మంది లబ్ధిదారులకు 57 లక్షల 18 వేల 719 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవ్వకూడదనే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న


పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

అందజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో ఇప్పటివరకు నియోజకవర్గంలోని రేపల్లె, నగరం, నిజాం పట్నం, చెరుకుపల్లి మండలాలలో సుమారు 2200 మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు రూ 13 కోట్ల రూపాయల విలువైన వైద్యసహాయం అందించామన్నారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో మంత్రి సోదరులు శివప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ, సీనియర్ నాయకులు వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, మీడియా కోఆర్డినేటర్ అజయ్ పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల, మేజర్‌న్యూస్: భావ పురి బ్రాహ్మణ సమైక్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదివారం ప్రారంభించారు ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది పేషెంట్లు పాల్గొన్నారు వారికి వైద్యులు సలహాలు సూచనలు అందజేసి, పలు టెస్టులు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని ఈ ఉచిత వైద్య శిబిరంసమాజ ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా శ్రీ భావపురి బ్రాహ్మణ సమాఖ్య, బాపట్ల వారి ఆధ్వర్యంలో, అపోలో స్పెక్ట్రా హాస్పిటల్స్ చీరాల వారి సహకారంతో బాపట్ల పట్టణంలో ఒక భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యనిర్వాకు తెలియజేశారు.




## ఉత్తమ బూత్ లెవల్ అధికారిగా కుంభ శిరీష

కొరిశపాడు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నుంచి ఉత్తమ బూత్ లెవల్ అధికారిగా కోరిశపాడు మండలం అనుబ్రోలువారిపాలెం గ్రామ పోలింగ్ కేంద్రం 296 బూత్ లెవెల్ అధికారిని కుంభ శిరీష ను ఎంపిక చేశారు. కుంభ శిరీష కు ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటేరియట్ విజయానంద చేతుల మీదగా ఆదివారం అవార్డు అందుకున్నారు.

## ఎక్సైజ్ సిఐకి రాష్ట్ర ఉత్తమ అవార్డు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వేమూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ విభాగం సీఐ రవి రాష్ట్ర ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు.ఎక్సైజ్ కమిషనర్ శనివారం విడుదల చేసిన అవార్డు ప్రధాన జాబితాలో వేమూరు సిఐ రవి పేరు ఉండటం పట్ల పలువురు హర్షం వ్యక్తపరిచారు. విధివిధానాలలో తనదైన శైలిలో పనిచేయడంతో పాటు పరిపాలనా



విభాగంలో మెరుగైన సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనల మేర విధులు నిర్వహించడం రెవిన్యూ పరంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విషయంలో గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలను నిలిపివేసే విషయంలో పటిష్ట చర్యలు చేపట్టడం లాంటి సేవలను గుర్తించి ఆయనకు రాష్ట్రస్థాయి అవార్డును ప్రకటించింది.ఈ సందర్భంగా సర్కిల్ పరిధి లోని సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజే శారు. సోమవారం నిర్వహించే రిపబ్లిక్ డే దినోత్సవ వేడుక ల్లో ప్రభుత్వం నుండి ఆయన ఈ అవార్డు అందుకోనున్నారు.

## టెక్నాలజీపై కిట్స్ కళాశాలలో ప్రత్యేక శిక్షణ

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల విద్యార్థులను భవిష్యత్ పరిశ్రమ అవసరాలకు సిద్ధంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు వేసింది. నేటి ఐటీ పరిశ్రమలో వేగంగా అభివృద్ధి చెందుతున్న యూజర్ ఇంటర్ఫేస్, యూజర్ ఎక్స్పీరియన్స్ టెక్నాలజీపై పరిశ్రమ ఆధారిత ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా విద్యార్థులను కేవలం అకడమిక్ పరిజ్ఞాన ంతోనే కాకుండా పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలతో సిద్ధం



చేయడమే కిట్స్ ప్రధాన లక్ష్యం. ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ కెరీర్ కు బలమైన పునాది వేస్తాయి' అని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డా.ఎ.రం గనాయకులు మాట్లాడుతూ పరిశ్రమతో అనుసంధానమైన ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా ఉద్యోగ అవకాశాలకు దోహదపడతాయి' అని పేర్కొన్నారు.

## ప్రజల సంక్షేమమే చింతమనేని లక్ష్యం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతో పని చేస్తూ ప్రజల సంక్షేమమే పరమావధిగా సేవలందిస్తున్న దెందు లూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభా కర్ ను ఆదివారం భట్టిప్రో లు తెలుగుదే శం పార్టీ నాయకులు అభినంది ంచారు. ఘనంగా ఎమ్మెల్యే ప్రభాకర్ నుసత్క రించారు.వినూత్న సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించే ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు.స్వపక్షమైనా, విపక్షమైనా తాను చెప్పాలనుకున్న విషయాన్ని ఖచ్చితంగా చెప్పే స్వభావం చింతమనేని ప్రభాకర్ కు ఉండటం విశేష మన్నారు.ప్రజలు కష్టాల్లో ఉంటే వారిని ఆదుకోవడంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చూపించే శ్రద్ధ ప్రశంసనీయమని



భట్టిప్రోలు టీడీపి నాయకులు పేర్కొన్నారు. దెందులూరు నియోజ కవర్గం లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కలిసిన వారిలో భట్టిప్రోలు మండల పరిషత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ యడ్ల జయశీల రావు. కంభం సుధీర్,సువ్వ బాబురావు,కసుకుర్తి నెహ్రు,కంకణాల రాజేష్,జి మహేష్,కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథసప్తమి వేడుకలు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మండలంలోని జంపని గ్రామంలో వెంచేసి యున్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం రథసప్తమి వేడుక లను ఆగమ శాస్త్ర ప్రకారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జరిగిన వార్షిక పూజా కైంకర్యాలలో సూర్య భగవానుని పంచ లోహ ప్రతిమకు పంచామృత అభిషేకం జరిపారు అనంతరం విశేష పూజలు నిర్వహించి భక్తుల చేత సూర్య అష్టకం సూర్య అష్టోత్తర నామాలు సూర్య స్తోత్రాలు పరాయణం చేయించారు. భక్తులు సామూహికంగా సూర్య ప్రార్థన



తో అర్ఘ్యం వదిలి అనంతరం నమస్కా రాలు చేశారు. రథసప్తమి పర్వదినం విశిష్టతను శ్రీనివాసమూర్తి భక్తులకు వివరిం చారు.ఈ సందర్భంగా సూరి బోయిన సుబ్బయ్య గంగా భవాని దంపతులు ప్రసాదవినియోగం చేశారు పెరుమాల వెంకట సుబ్బయ్య.. మాధవి దంప తులు త్రిమూర్తి స్వరూప చిత్రపటాలను అందజేశారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి: కలెక్టర్ వినోద్‌కుమార్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రజాస్వామ్యంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. వై జంక్షన్ బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ అగ్రభాగాన నిలిచి యువతను




ప్రోత్సహించారు. "నా దేశం-నా ఓటు అంటూ" యువత పెద్ద పెట్టున నినదించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని కలెక్టర్ చెప్పారు. ఓటు ద్వారా మంచి నాయకుడు, మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చన్నారు.



## ఉచిత షుగరు వైద్య శిబిరానికి విశేష స్పందన

చీరాల, మేజర్‌న్యూస్: వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామి వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత షుగరు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి వేకువ జాము నుండే హాజరైన కి1196 మంది షుగరు బాధితులకుకి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, నెలకు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.శిబిరానికి వచ్చిన వారికి అల్పాహారం, తాగునీరు సహా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించారు. రోగులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా వేగంగా వైద్య పరీక్షలు నిర్వహించేలా ప్రత్యేక ఏర్పా ట్లు చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, షుగరు బాధితులు కేవలం మందులపై ఆధారపడకుండా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూ చించారు. ఆహార నియమాలు పాటించడం, మానసిక ఒత్తిడిని తగ్గించు కోవ డం, రోజూ నడక మరియు వ్యాయామం చేయడం ద్వారా షుగర్‌ను నియ ంత్ర ణలో ఉంచుకోవచ్చని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో వైద్యులు, ట్రస్ట్ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, విద్యార్థులు సమన్వయంతో సేవలు అందించారు.



## దేవాంగపురిలో సేవా కార్యక్రమం

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా, చీరాల మండలంలో రథసప్తమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ నూలు మిల్లు చైర్మన్ బొడ్డు కోటి లింగం జ్ఞాపకార్ధంగా ఆయన ధర్మపత్ని బొడ్డు మల్లేశ్వరి ఆధ్వర్యంలో దేవాంగపురి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు బియ్యం, కూరగాయలు వంటి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లజోడ్లు కూడా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల వ్యవసాయ కమిటీ చైర్మన్ కొతవరపు జనార్దన్ రావు, గౌతమ్ హ్యాండ్‌లూమ్స్ అధినేత, సీనియర్ టీడీపీ నాయకులు సిద్ది బుచ్చేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు బొడ్డు కోటి లింగంతో కలిసి తెలుగుదేశం పార్టీలో పనిచేసిన పూర్వపు రోజులను గుర్తు చేశారు. సిద్ది వెంకటబుచ్చేశ్వర రావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు సహాయం చేయడం ఆదర్శప్రాయమని అన్నారు.దేవాంగపురి టీడీపీ అధ్యక్షులు పృథ్వి లలిత మోహన్ బొడ్డు కోటి లింగం చేనేత వృత్తిదారులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దాత బొడ్డు మల్లేశ్వరి, దేవాంగపురి సెక్రటరీ మండలపు శ్రీనివాసరావు, సజ్జా రేణుక, సజ్జా సూర్య బాలనందము, బండారు వెంకట సుబ్బారావు, దున్న శేషాలక్ష్మి, నాసిక శివాజీ, పింజల శైలజాతో పాటు పంచాయతీ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూర్య భగవానుని ఆలయంలో భక్తుల రద్దీ

చీరాల, మేజర్ న్యూస్: రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా చీరాల మండలం జాండ్రపేట సీతానగరం రైల్వే గేట్ సమీపంలోని ప్రసిద్ధ సూర్య భగవానుని ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.భక్తులు క్యూలైన్లలో బారులు తీరి సూర్య భగవానుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయగా భక్తులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదలను స్వీకరించారు..రథసప్తమి వేడుకలతో చీరాల ప్రాంతం అంతా భక్తిశ్రద్ధలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.








# గణతంత్ర దినోత్సవ వేడుకులకు సర్వం సిద్ధం

**జిల్లా పోలీసు మైదానంలో ఏర్పాట్లు పూర్తి**

**పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఒంగోలులోని జిల్లా పోలీసు మైదానం సర్వం సిద్ధం అయ్యింది. ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. పోలీసు పరేడ్ రిహార్సల్స్ ను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పరిశీలించారు. పోలీస్ బలగాలు, హోమ్ గార్డులు, ఎన్సీసీ విభాగాల నుండి మొత్తం 6 ప్లాటూన్లతో నిర్వహించిన కవాత్ రిహార్సల్స్‌ను పరిశీలించారు. ఈ కవాత్‌కు ఆర్ఐ రమణ రెడ్డి పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీస్ బలగాల కవాత్‌ను పరిశీలించికవాత్ ను నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు. ఈవేడుకలకు అతిథులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్న నేపథ్యంలో పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, ఎక్కడా ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. తీవ్రవాదులు, అతివాదులు, ముఖ్యమైన ప్రజాప్రతినిధులను మరియు విఐపిలను ఏదైన ప్రాంతంలోని రూమ్‌లో బంధించినప్పుడు మన పోలీస్ స్పాట్ కమాండోలు రంగంలోకి దిగి సురక్షితంగా ప్రముఖలను ఎలా కాపాడుతారో డెమో ద్వారా ప్రదర్శించారు. రేపు ఇంకా అద్భుతంగా ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శిడిఎస్పీ లక్ష్మీనారాయణ, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు శ్రీకాంత్ బాబు, నాగరాజు, శ్రీనివాసరావు, విజయకృష్ణ, సోమశేఖర్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఆంధ్రప్రదేశ్ డాడ్జ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలు




చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి భాష్యం జువీ స్కూల్లో ఈ నెల 22 నుండి 24 తారీకు వరకు జరిగినటువంటి ఆంధ్రప్రదేశ్ 18ష్ర డాడ్జి బాల్ ఛాంపియన్సీ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి వివిధ జిల్లాల అయనటివంటి విశాఖపట్నం, విజయనగరం, ఈస్ట్ గోదావరి,వెస్ట్ గోదావరి కృష్ణ, గుంటూరు, బాపట్ల ప్రకాశం, నెల్లూరు,కర్నూలు అనంతపురం నుండి క్రీడాకారులు ఈ డాడ్జి బాల్ ఛాంపియన్ షిప్‌కి హాజరు కావడం జరిగింది. ఈ మూడు రోజులు జరిగినటువంటి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించినటువంటి జిల్లాలు సీనియర్ బాలూరు విభాగంలో బాపట్ల ప్రథమ, ప్రకాశం ద్వితీయ స్థానం గుంటూరు తృతీయ స్థానం కైవసం చేసుకున్నది.

**బాలికల విభాగంలో...** ప్రకాశం ప్రథమ స్థానం బాపట్ల ద్వితీయ స్థానం గుంటూరు తృతీయ స్థానంలో నిలిచినది.

**మిక్స్ విభాగంలో...** ప్రకాశం మొదటి స్థానం, నెల్లూరు ద్వితీయ స్థానం, కృష్ణాజిల్లా తృతీయ స్థానంలో నిలిచినది. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో బాలికల విభాగంలో మరియు బాలురు విభాగంలో ఉత్తమ క్రీడాకారులను సెలెక్ట్ చేసి వారిని ఈనెల 29 నుండి ఫిబ్రవరి 1 తారీకు వరకు జరగబోయే జాతీస్థాయి పోటీలకు తమిళనాడు పంపడం జరుగుతున్నది. అభినందనలో పాల్గొన్నటువంటి ముఖ్యఅతిథులుగా హాజరై గోగినేని వెంకటేశ్వర్లు, పునాటి వెంకట్రావు, గమిని ప్రసాద్, ముప్పూరి చలమయ్య, వెంపరాల ఆంజనేయులు, గోపురపు పూర్ణచంద్రరావు, ప్రకాశం జిల్లా డాడ్జ్ బాల్ చైర్మన్ గొల్లపూడి చౌదరి, ప్రకాశం జిల్లా భాష్యం స్కూల్స్ జోనల్ ఇన్చార్జ్ శ్రీకృష్ణ గణేష్, పాఠశాల ప్రిన్సిపల్ జై కృష్ణ కార్యక్రమాన్ని హాజరు కావడం జరిగినది. ఇందులో భాగంగా ముఖ్య అతిథులు క్రీడల యొక్క ప్రాధాన్యత గురించి క్రీడల వల్ల జరిగే శారీరకద్రత్వం మరి మానసిక ఉత్సాహం గురించి తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ మోరబోయిన సుబ్బారావు ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమం జరిపించి కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను ఒంగోలు శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తెలియజేశారు. 1947 ఆగస్టు నుండి మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అనేక మంది దేశ నాయకులు, ప్రజలు 1857 నుండి బ్రిటీష్ పాలనపై జరిపిన సుదీర్ఘ పోరాటాలు, త్యాగాల ఫలితమే. అందరికి సమాన హక్కులు – అవకాశాలతో తయారు చేసిన మన రాజ్యంగ ప్రతిని 1950 జనవరి 26 న ఆమోదించడం జరిగింది. ఆ రోజునే మనం రిపబ్లిక్, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. ఆ మహోద్యమకారులకు నివాళులు అర్పించి, ఏల్లవేళలా మన దేశాన్ని కాపాడుచున్న సైనికులను అభినందిస్తూ, నేడు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఒంగోలు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ అందరకీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# కనుల పండుగగా రథసప్తమి వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు .రథసప్తమి పండుగను పురస్కరించుకొని స్వామివార్లను సప్త వాహనాలలో అలంకార భూషితుడై పట్టణంలో ఊరేగింపుగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో ఉదయం స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. దేవస్థానం ఆధ్వర్యంలో కోలాట భజనలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా పట్టణంలోని వివిధ కూడళ్లలో దాతలు అన్నప్రసాదాలు, అల్పాహారాలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గ్రామోత్సవంలో ,దేవస్థానం కమిటీ ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో విద్యా అభివృద్ధిపై అవగాహన



పంగులూరు, మేజర్ న్యూస్: విద్యా ప్రగతిలో సరైన అవగాహనతో ముందుకు సాగడం ద్వారా జీవితంలో విజయం సాధించవచ్చని పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బి వీరనారాయణ అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులు ఏ విద్యలు అభ్యసించవచ్చు, వాటి ద్వారా ఎలాంటి ఉద్యోగాలు సాధించవచ్చు అనేదానిపై విద్యార్థులకు డాక్టర్ బత్తుల వీర నారాయణ అవగాహన కల్పించారు. రోటరీ కార్యదర్శి రాయిని రామారావు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు, రావి శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.



## కనిగిరిలో ఘనంగా ఒంగోలు తెదేపా పార్లమెంట్ కమిటీ పరిచయ వేడుక

మర్రిపూడి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా కనిగిరి పట్టణంలో ఒంగోలు పార్లమెంట్ కమిటీ పరిచయ కార్యక్రమ సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సమావేశానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి హాజరయ్యారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కఠారి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని వివిధమండలాలకు సంబంధించి నూతన కమిటీ సభ్యులను పరిచయం చేశారు. ముఖ్యంగా మర్రిపూడి మండలానికి సంబంధించి ఇద్దరు ముఖ్య నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించారు. మర్రిపూడి మండల కార్యనిర్వాక కార్యదర్శిగా చేరెడ్డి నరసారెడ్డి, మండల అధికారప్రతినిధిగా దాసరి వెంకటేశ్వర్లను నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు, నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశంపార్టీ తిరుగులేని శక్తిగా ఎదగాలని, నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ ప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. నాయకుల నియామకం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ జై తెలుగుదేశం నినాదాలతో సభా ప్రాంగణాన్ని హోరెత్తించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1981–1982 సంవత్సరం పూర్వవిద్యార్థినీ, విద్యార్థుల ఆత్మీయ సమావేశం దోర్నాల్లోని వి.ఎం.గ్రాండ్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. ఆత్మీయ సమావేశానికి పూర్వ విద్యార్థులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా అలనాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు గుర్తు చేసుకుంటూ ఆనంద భాష్పాలతోపరవశులయ్యారు. ఈ సందర్భంగా పి.దిగంబరాచారి, సుధలు పాటలుపాడి అందరిని మైమరిపించారు. ఈ పాటలతో పూర్వవిద్యార్థులందరూ ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పి.దిగంబరాచారిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.గురుభక్తిని చాటుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పి.దిగంబరాచారి, గ్రంధి సుదర్శనం, ఎస్ కె.కాసిం,ఆర్ సత్యనారాయణ, రామ్మోహన్‌రావు, కే.చెన్నయ్య, శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, ఎన్.కాశయ్య, బట్టు.బ్రహ్మానందరెడ్డి, రమణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



ఒంగోలు ఏ వన్ కన్వెన్షన్‌లో జరిగిన శిద్దా బాలాజీ, తేజస్విని దంపతుల కుమార్తె వైభవి శ్రీశ్రేష్ఠ ఓణీల వేడుక ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మిపద్మావతి, శిద్దా సుధీర్‌కుమార్, శిద్దా శృతి దంపతులు, మన్యం ఫణికుమార్, సునీత దంపతులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

